# హైదరాబాద్ - సికిందరాబాద్‌లను ఎలా అభివృద్ధి చేసారన్నది తెలుసుకోండయా!



దృశ్యాదృశ్యంగా ఉన్న 'అ - ఆ' అక్షరాలను అభివృద్ధి చేసారా? పెద్దపెద్ద పరిశ్రమలను తెచ్చారా? హైటెక్ హైటెకో అంటూ అభ్యున్నతిగా చెయ్యడమేమంత సమంజసం! నీతికరమైన విద్య నిర్మూలనకు నడుముగట్టారు. హైదరాబాదు జంటనగరాల చుట్టూ వున్నా కొండశ్రేణులను కొట్టివేసారు. అంతస్థులకంతస్థుల కాలనీలు గట్టే రియల్ ఎస్టేటుదారుల ఉన్నతికి (పెడ) దారులన్వేషింప చేసారు. పెద్దపెద్ద భవనాల్లో స్మగులింగులు జరగడానికి, ఆగంతకులు, హంతకులు తలదాచుకోడానికి, పేకాటలకు జూదకారులకు ఆయా పార్టీ నాయకులు సిరిసంపదలను పెంచుతూ పంచే దిశకు ప్రోవులయ్యారు. రోడ్లనేమైనా వృద్ధిపరిచారు. చినుకంత మేర విస్తరింపబడిన రింగురోడ్డును, నెక్లెసు రోడ్‌ను, టేంకుబండ రోడ్లను అభివృద్ధిగా చూపించడమది అభివృద్ధియవుతుందా? రోడ్డు మీద కుళ్లు పెంటలు, మురుగునీటి ముక్కంపులెలా భరిస్తున్నారని పౌరులనే ప్రశ్నిస్తున్నాం! నాయకులపై ప్రశ్నింపమని కోరుతున్నాం.

రైలుగట్ల వొంపులందు మలవిసర్జన చేయడం, పందుల స్వైర్యవిహారమూ చూడమంటున్నాం! హోటళ్లు పెరిగాయి. కమ్యూనిటీ హాలులు ఫంక్షను హాలులు పెరిగాయ్. సినిమా పరిశ్రమతో జూబిలీహిల్సు ప్రాంతంపేరుకేగాని, కొండలెక్కడున్నాయ్! దొరికినంతవఱకూ కొండలనూ మ్రింగి ఉన్న నాలుక నుంచీ అంగుడు వరకూ గొంతు దిగని కొండనాలుకడ్డురావడంతో జనులు ఘనంగా బీరుబ్రాందీలనే పుచ్చుకుంటున్నారు. ఇందుకు నాయకులెవరూ భిన్నులు కాదు కాబట్టి సీసాల పరిణామం నుంచీ పీపాల వరకూ త్రాగేస్తున్నారు. ఉన్నవాడు స్టార్ హోటల్సులోనూ, లేనివాడు రోడ్లపైననూ తిరుగుతున్నాడు. సందులనుంచీ నెక్లెసు రోడ్‌వరకూ ఆడది తిరగలేకపోతూన్నది.

హైటెక్కు విజ్ఞానం వచ్చిన తరువాత ఏ ఇంజనీరింగు (ముఖ్యంగా కంప్యూటర్ చదివినవాడు) పట్టాపుచ్చుకున్నవాడెవడూ, దేశంలో ఉండడం లేదు. దేశంలో వున్న ఏ అమ్మాయి యితర విద్యలవాణ్ణి పెళ్ళాడడాని కిచ్చగించడం లేదు. ఇంజనీరేతరవానికి పెళ్ళికావడం కష్టంగానే ఉన్నది. ఈ హైటెక్కు వలన టెక్కుహైట్ పెరిగింది. సుక్షత్రియుడైన ఓ కులీన కుటుంబీకుడు కంప్యూటరైజ్డ్ విద్యార్థులకు ఉపాధిలో టెక్కును పెంచి అలా- కంపెనీ పరంగా తన స్థాయిని కూడా పెంచుకుని, ముఖ్యమంత్రి ప్రోవుతో బిల్‌గ్రేట్ అతిథ్య గౌరవంలో గ్రేట్ గ్రేట్‌యై అటు తరువాత ఏమైనాడో విద్వత్ప్రపంచానికి తెలుసు. ఏరికోరి అమెరికా వెళ్ళిన ఆంధ్ర ఇంజనీరింగు ఉద్యోగులకు తమ అనుంగు కుమార్తెలనిచ్చి పాణి గ్రహణం చేసి, వారి కాళ్లపారాణి ఆరకుండగనే వారి జీవనజ్యోతి కొడిగట్టడం (అందరికీ కాదు సుమండీ!) టి.వి. ఛానల్సు ద్వారా, ఇతర మీడియం ద్వారా చూస్తూనే ఉన్నాం. హైదరాబాదు ఏదైనా పర్యాటకులను ఆకర్షిస్తుందంటే- అది నిజాము నవాబుల క్రెడిట్. మన నాయకుల కృషికాదు. మనదెపుడూ డెబిట్టే!

ఎవరు హైదరాబాద్ అభివృద్ధి చెందిందన్నా- ఏందా అభివృద్ధి అని అడగండి? నిలబెట్టి అడగండి!

# అధ్యయనంతోనే భరద్వాజ మహర్షి 3 జన్మలనూ గడిపారు!


భరద్వాజ మహర్షి పేరుగల గోత్రమ్మాది. విమానశాస్త్రమును విశదీకరించిన మహర్షి అనే కన్నా - ఆయనే ఆద్యుడని చెప్పాలి. అలాటి విజ్ఞతగల మునుల మార్గంలోనే అన్వేషణం చేయాలి.

వేదాధ్యయనంతోనే ఇవన్నీ సాధ్యమవుతాయ్. నిరంతరపఠనం, నిరంతర శ్రవణం, అనుష్ఠానం చేయాలి. భరద్వాజమహర్షి భగవత్కృపతో మూడు జన్మలెత్తారు. మూడు జన్మలలోనూ వేదాధ్యయనమే. దేవలోకానికి ఈ మహర్షి నిరంతర అధ్యయన కృషి తెలిసింది. దేవేంద్రుడు విస్మయుడు కావడం కాదు. వెంటనే స్పందించాడు. భూలోకమునున్న భరద్వాజ మహర్షికి దర్శనమిచ్చాడు. 'మునిశ్రేష్ఠా! నీ వేదాధ్యయన విజ్ఞానం విని వచ్చాను. నీకు మరోజన్మను ప్రసాదిస్తే-ఏంచి చేస్తావని ప్రశ్నిస్తే నిరంతర విద్యార్జన కోసం వేదాధ్యయనం చేస్తాను అన్నాడు. ఎంతకాలమని అధ్యయనం చేయగలవు? వేదములు అనంతములని ఎరుగవా? అనగానే నా జీవితాన్ని విద్యార్థిగా గడపడానికే యత్నిస్తాను అన్నారు. ఇంద్రుడా మహర్షి విద్యాకుతూహల మెరిగి సుగుణోపాసన ఉపదేశించాడు. విజ్ఞానాన్ని సంపాదించుకోవడంతో బాటు, సుగుణ గుణ సంపన్నతను పెంచుకోవాలి. ఎంత పాండిత్యం సముపార్జించినా, ఇంకా తెలుసుకోవలసినది ఉందని భావించాలి.



ఇందుకో ఉదహారణ చెప్పారు గురువులు. దూర్వాస మహాముని సమస్త శాస్త్రాలూ అభ్యసించానని బండెడు గ్రంథాలతో శివసన్నిధికి వచ్చాడు - అక్కడున్న నారదముని, గాడిద బరువు మోసినట్లు అన్ని గ్రంథాలు మోసుకొస్తున్నారేమిటి- యని ఎగతాళి చేయగా, గార్దభం మోసే బరువు గార్దభానికే తెలుస్తుందన్నట్టు చూడగానే ఆత్మజ్ఞానం లేనివానికి ఎంత జ్ఞానం ఉండి ఏంప్రయోజనం; అనుకున్నాడు.

భరద్వాజ మహర్షి వేద విజ్ఞానంతోపాటు ఆత్మజ్ఞానం కలిగి ఉన్నందుననే శ్రీరామచంద్రునికెన్నో అస్త్రాలు ప్రసాదించగలిగాడు. ఎంతమంది శిష్యులను జ్ఞానుల్ని కావించాడు. పాండిత్యం రాణించాలంటే ఆత్మజ్ఞానం అవసరం అదిలేకనే దేశనాయకులు దేశాన్నీగతికి తెచ్చారు.



# జ్ఞానశక్తిని దీప్తింపచేసే శక్తి గ్రంథాలకే ఉంటుంది

## - పుంఖాను పుంఖంగా గ్రంథాల్లోని పుటపుటా చదివితేనే ఆ ఆజ్ఞానం విదితమవుతుంది-



అక్షఱ విలువలు అప్రతిహాతంగా సాగాలని తెలుగులో ఎందరో పెద్దలు నూరుసంవత్సరాల క్రితమే భావించి, గ్రంథమాలల్ని కొందరు గ్రంథాలయాల్ని కొందరు స్థాపించారు. ఈ ఉద్యమానికి ఊపిరిగా నిలిచినవారు పోయినా వారి స్మృతిని గ్రంథాలయ శతసంవత్సరోత్సవంగా డా॥ రావి శారద నిరంతర నిరుప మాన కృషిఫలితంగా జరిగినట్లు- గ్రంథాలయ సర్వస్వం మా(న)సపుత్రికగా గ్రహించి మామానసమున ఉల్లాసం కలిగింది. ఎందరెందరో హృదయకందితులై, పాల్గొన్న వారి ఆనందాన్ని స్పృశించే శక్తిలేకున్నా, ఏప్రిల్ సంచికలోని ఒకటి రెండు వ్యాసాలను గ్రహించి సంగ్రహించడం జరిగింది.

విజ్ఞానగంథం వెల్లివిరిసే పుస్తకాల నందరూ కొని చదువలేరు. అట్టివారిని పరిపూర్ణ సాంస్కకృతిక, సాంప్రదాయ, ఆర్ష విజ్ఞానబద్ధమైన గ్రంథాలను గ్రంథాలయాలలోనే చదవగలం. ఇందు నన్ను బాగా ఆకర్షించిన వ్యాసం షిర్డీ సాయినాథ సద్గురుని వ్యాసం. ఆయన సచ్చరిత్ర చదివినవారికి ఆయన జీవిత చరితమే గాకుండా ఆయనగా చెప్పుకున్నట్లు దబోల్కర్ వ్రాసిన చరిత్రలో- బాబా భక్తులను గ్రంథపఠాసక్తపరులుగా చేయడానికి, ఆయన ఎన్నో గ్రంథ విషయాలను పేర్కొనడం- బాబా యిన్ని గ్రంథాంతరవిషయాల నెలా పేర్కొన్నారనే విషయం పఠనాసక్త పట్ల ఉన్న విషయ విశేషణం గొప్ప గ్రంథ పిపాసిగా తెలియచేస్తున్నది.

### శిరిడి సాయిబాబా : గొప్ప గ్రంథ పిపాసి

సాయిబాబాను 'గ్రంథ పిపాసి' అనడం ఏమిటి; ఆయన సద్గురువు దేవుడు కదా! 'గ్రంథ పిపాసి' ఎలా అవుతారు అని అనుకోవడం సహజం. 'గ్రంథ పిపాసి' అంటే గ్రంథాలపట్ట తీవ్రవాంఛ యిచ్చ సంప్రేరణగల మహావ్యక్తి. ఇంకా చెప్పాలంటే మంచి గ్రంథాల్ను ఏమిటో తెలుసుకోమనడం. చదవడం, ఇతరులచే చది వించడం. ఆసక్తిగల మహా సద్గురుడు కావడం విశేషం. శిరిడి సాయిబాబా గ్రంథాలను ఎపుడు చదివారూ, ఎవరిని చదువమన్నారూ; ఏ గ్రంథాలు చదువమన్నాడు? ఏ సందర్భంలో చదువమన్నాడు? వీటన్నింటికి సరియైన సమాధానాలు దొరికినపుడే ఆయనను 'గ్రంథ పిపాసి' అనగలము. అయితే ఈ ప్రశ్నకు 'శ్రీసాయి సచ్చిరిత్ర'లో సమాధానం ఉంది. ఒక దివ్యమైన, భవ్యమైన, నవ్యమైన పరమపవిత్రమైన, విశిష్టమైన, శిష్టమైన, అపూర్వమైన, అద్భుతమైన గ్రంథం సాయి చరిత్ర.

ఈ విశ్వంలో వెలువడిన గొప్ప ఆధ్యాత్మిక గ్రంథాలైన గురుగీత, భగవద్గీత, భీష్మగీత, ఉద్దవగీత లాంటిదే సాయిగీత (శ్రీసాయి సచ్చరిత్ర). 1929లో 'కైలాసవాసి' అయిన శ్రీగోవింద రఘునాథ్ దాబోల్కర్ (1859-1909) (హేమాడ్‌పంత్) మరాఠీలో రాయగా, శ్రీ నాగేష్ వాసుదేవ్ గుణాజీ ఇంగ్లీషులో అనువదించారు. ఇంగ్లీషు నుండి 1953లో శ్రీ ప్రత్తినారాయణరావు తెనిగించారు. తదనంత రం మరాఠీ భాషలోని శ్రీ సాయి సచ్చరిత్రను, 2002లో స్వామి అచలనాంద సరస్వతిగారు తెలుగులో అనువదిం చారు. అలాగే 2007లో సాయిబాబా అంకితభక్తురాలు, గొప్ప రచయిత అయిన కీ॥శే॥ విమలాశర్మ తెనిగించారు. ఇలా ఇలా ఎందరో సాయి అనుగ్రహా, అనువాద కర్తలు రాస్తూపోతూన్నారు.

### గ్రంథాలయ ప్రాశస్త్యం

భారతీదేవికి బంగారు పీఠంబు
వాగ్దేవి నిత్యనివాస మనని;
విద్యలతల్లికి విడిదిగా వెలుగొందు
మాణిక్య మహనీయ మందిరంబు;
విద్యార్థు లాశించు విజ్ఞాన వెల్లువ
సకల శాస్త్రంబుల సంచయంబు;
ప్రాచీన వాఙ్మయ పచ్చల హారంబు
నవ్య మేధావి వర్గంపు దివ్యపథము.

ఔర! గ్రంథ భండారంబు లవనియందు
మహిత మార్గాన నడిపించి మానవాళి
వేవిధంబుల నందించి విబుధమతిని
దివ్యమగురీతి భవితను దీర్చిదిద్దు!

విద్యార్థిలోకంపు విజ్ఞాన జలధిగా
గ్రంథాలయంబులు ఘనత గాంచె!
మదిమెచ్చుగ్రంథాలు మహిళలకందించి
గ్రంథాలయంబులు ఘనతగాంచె!
వివిధ వృత్తుల వారి విషమ సంద్రంబుగా
గ్రంథాలయంబులు ఘనత గాంచె!
స్వచ్ఛంద పాఠకుల్ మెచ్చురీతిగ నొప్పి
గ్రంథాలయంబులు ఘనతగాంచె!
ముదిమి జనులకు నిచ్చెడి ముక్తిపథము
భక్తిగ్రంథాలు జక్కగా ప్రబలునెలవు.
అన్ని వర్గాల పఠితులు ఔర! యనెడు
పౌర గ్రంథాలయంబులన్ బ్రస్తుతింతు!!

– భమిడిపాటి కాళిదాసు

స్వామి అచంచలానంద సరస్వతిగారు తెనిగించిన 'శ్రీసాయి సచ్చరిత్ర'ను ఆధారం చేసుకుని రాయడం జరిగింది చదువరులు ఈ గ్రంథం చదువతగ్గది. ఈ గ్రంథం సాయిబాబా భక్తుల ఇండ్లలో, బాబా మందిరాలలో లేదా బుక్‌షాపుల్లో చౌకధరకే లభిస్తుంది. ఇంటర్నెట్‌లో కూడా ఉంది.

శ్రీసాయి సచ్చరిత్రలో ఏయే గ్రంథాలు పేర్కొనబడినాయో, వాటి గ్రంథకర్తలు, అధ్యాయం మరియు పేజి నెంబర్లతో సహా తెలుపబడినవి అట్టి గ్రంథాలు బాబావారు ఎవరితో పారాయణం చేయించారు. ఎందుకు చేయించారు, ఏ సందర్భంలో చేయించారు అనే వివరాలు శ్రీసాయి సచ్చరిత్రలో లభిస్తాయ్.

భక్తవిజయం, సంతవిజయం, భక్తలీలామృతం, సంతలీలామృతం, భక్తలీలా మృతం/ అర్వాచీన భక్తలీలామృతం, సంతకథామృతం, రఘునాథ్ సావిత్రి, భజనమాల, బాబాలీలలు / సాయికథలు, సాయిప్రభ/ సాయినాథప్రభ, చతుర్వర్గ చింతామణి, రాజ్యప్రశస్తి / రాజ్యప్రశస్తి (సంస్కృత మహాకావ్యం), లేఖన కల్పతరు (కవితా సంకలనం) భగవద్గీత (శ్రీకృష్ణునికి అర్జునునికి జరిగిన సంభాషణ), మహాభాగవతము (భాగవతం), గురుచరిత్ర, ఏకనాథ భాగవతము, భావార్థ దీపిక / జ్ఞానేశ్వరి, భావార్థ రామాయణం అధ్యాత్మరామాయణం, ఛాందోగ్యోపనిషత్, విష్ణుసహస్రస్తోత్రం, (విష్ణుసహస్రనామావళి) ఈశావాస్య భావార్థ దీపిక (వాజసనేయ సంహితోపనిషత్/ మంత్రోప నిషత్ /ఈశావాస్య భావార్థ బోధిని-18 శ్లోకములు), గీతారహస్యము, పంచరత్నగీత, పంచదశి, వివేకసింధు, రామనవమి కథ, రామాయణం, దశావతారాల స్తోత్రాలు, రామకృష్ణపరమహంస జీవితచరిత్ర, రామవిజయం, హరివరద (మరాఠీలో) భగవద్గీత 10వ అధ్యాయానికి వ్యాఖ్యానం, కఠోపనిషత్, ఉద్ధవగీత, మహాభారతం, అష్టాంగయోగం, ఖురాన్, రామరక్షాస్తోత్రము, గురు కృపాంజన్‌పాయో మేరీభాయి, తుకారం అభంగాలు, భాగవతానికి విమర్శ, బృహదారణ్యక ఉపనిషత్, విచారసాగరము, అక్కల్‌కోట మహారాజ్ పుస్తకం- ఈ జాబితాలోని ప్రతి గ్రంథం అతి ముఖ్యమైనదే అమూల్య మైనది. ఇవన్ని కూడా అసామాన్య, అనన్య, అచంచల, అమోఘ, అపురూపగ్రంథరాజాలు. ప్రతిగ్రంథంలో కూడా జ్ఞాననిధులు పుష్కలంగా నిక్షిప్తమై ఉన్నాయి.

85,00,000 జన్మల అంతిమంగా దొరికిన అతి దుర్లభమైన ఈ మానవ జన్మ పరమలక్ష్యం – జనన మరణ చక్రాల వలయ బంధం నుండి సద్గతి (జన్మ రాహిత్యం) పొందడమే. దీనిని పొందాలంటే కేవలం ఆధ్యాత్మిక (ఆత్మ, పరమాత్మల పరిశీలన) జ్ఞానం కావాలి. మనిషి కర్మజీవి, కాయం ఇవ్వబడింది కర్మ చేయడానికే. కాబట్టి కర్మలన్నియు అగ్నికి ఆహుతి కావాలంటే జ్ఞానం ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. అందుకే 'జ్ఞానాగ్ని దగ్ధ కర్మాణాం' అన్నది శాస్త్రం.

(తరువాయి 17వ పేజీలో)

# దినకరా! శుభకరా!



తాన్‌సేన్ దీపక్ రాగాన్ని పాడి ఆరిన దీపాలను వెలిగించాడని అక్బర్ గూర్చిన చరిత్రాంశాలు వివరించేటపుడు చెబుతారు. మన ఆంధ్ర దేశంలో పుట్టి, స్వయం శక్తితో 'తుంబరు- నారదుల్లా లలిత, కర్ణాటక, హిందూస్థానీ బాణీల్లో స్వరబాణీలను కట్టి, తను ఆలాపించి, తను వున్నంతవరకూ ఇతర విద్వాంసులను కూడా తనకు మించినవారనీ తపన కలిగిన ఆదర్శ సంగీత స్వరకల్పుడూ సలలిత సుధారసగాయకుడైన ఒక్కడే ఒక్కడు- అతడు ఘంటసాల వేంకటేశ్వరరావు! అందరిలో కొందరు తమప్రజ్ఞావిశేషాలను సమన్వయపరిచి, స్వశక్తిపరులై హాయిగా పాడుతూ వెలగని దీపాలను వెలిగింపజేసారు. గ్రీష్మతాపము పెరిగి ప్రకృతి నుపశమించేస్తూ 'మేఘమిలహరి'ని పాడి ప్రకృతి కృతిమయమైన వేడిగరిమను '0' స్థాయికి తెచ్చి చల్లబరిచారు. ఇదొక చరిత్ర!

ఓసారి పిఠాపురంలో ఘంటసాలవారు తమబృందంతో సంగీత కచ్చేరీ చేయడానికి కుపక్రమించారు. ప్రాంగణమంతా జనమయం. అట్టి జనమయాన్ని చూచి కన్నుగుట్టిన వరుణుడు జలమయం చేయాలనుకున్నాడు. చిల్లర చినుకులుతో ప్రారంభించి, చినుకు చినుకను జడివానగా కురిపింపతొడగినాడు. కార్యక్రమాన్ని కొనసాగించడానికీ వీలులేదు. ఆపడానికీ వీలులేదు. మరోజాములోపున మద్రాసుకు తిరుగు ప్రయాణం చేయాలి. లేనిచో వాయిద్య బృందానికి యిబ్బంది కలుగుతుంది. వరుణ కరుణ కోసం ఎదురుచూసాడు. చూసాడు. కన్నులు చురకత్తులు కాలేదు. అదింకా సాయం సమయమే చూసానని గుర్తించాడు. గళమెత్తాడు. 'వినాయక చవితి' చిత్రంలోని 'దినకరా! శుభకరా' అని పల్లవిని గొంతు కరుణ ఆర్ద్రములతో సంగమించి పాడడం ప్రారంభించాడు. డ్యూటీ ముగించి, పశ్చిమాద్రికి వెళ్ళిపోతున్న రధారూఢుడైన సూర్యుడు వెనుదిరిగి, రథసారథియైన కశ్యపుణ్ణి రథం వెనుకకు త్రిప్పమన్నాడో యేమో – కరుణకిరుణ భాసిడవుతూ – వరుణున్ని అక్కణ్ణుంచి తరిమి కరుణుడై, కిరణ కరుణ సంజాతుడై వానా వానా వెళ్ళు వెళ్ళకపోతే చెంపచెళ్ళు యనే హుకుమ్ జారీ చేసాడు – అది ఘంటసాల గొంతు నాళాల్లో పెల్లుబుకిన గానస్వరమే. ఎందరికి జ్ఞాపకముందో! పాత దినపత్రికల పుటలను తిరగెయ్యండి!

# విశ్వమత ప్రవక్త



విశ్వమంతా ఆదరణ పొందుతున్న భారతీయ తత్త్వచింతనకు హైందవ భావోన్నతికి నవీన యుగాచార్యులు స్వామి వివేకానంద.

వేదవేదాంతాల నుంచి వికసించి, బహుశాస్త్ర విద్యల్లో విస్తరించిన అత్యంత ప్రాచీన నిత్యనూతన సనాతన భారతీయ ధర్మాన్ని పాంచజన్య శంఖోనాదంగా విదేశీ వేదికపై వినిపించిన అభినవ జగద్గురు వాయన.

1863 జనవరి 12న జన్మించిన ఈ తేజఃపుంజం, తన ముప్పయ్యో ఏట అమెరికాలోని షికాగో నగరంలో హిందూమతం తరపున మాట్లాడేందుకు 'విశ్వమత మహాసభ'లో పాదం మోపారు.

కేవలం అయిదు నిమిషాల ప్రసంగంతోనే సుమారు ఆరువేల పైచిలుకు శ్రోతల్ని, విశ్వంలోని వివిధ మతాచార్యులను ఆశ్చర్యపరిచారు. అది హిందూ ధర్మాన్ని ఆవిష్కరించిన సందేశం మాత్రమే కాదు. విశ్వమతాన్ని ప్రతిష్ఠించిన విశిష్టోపన్యాసం, భారతదేశ వైభవాన్ని, ప్రశస్తినీ ప్రకటించిన ప్రణవనాదం. సర్వమతాలను సమన్వయపరుస్తూ అన్నింటి లక్ష్యమైన పరమార్థాన్ని భారతీయ వేదాంతం ప్రబోధించిందన్న సత్యాన్ని సాక్షాత్కరింపజేశారు.

ఆధ్యాత్మిక స్పృహతో సాగే జీవితమే సంపూర్ణమని వివేకానంద భారతీయులకు బోధించిన కర్తవ్యం. దరిద్రాన్ని నిర్మూలించేందుకు సేవాధర్మాన్ని అవలంభించాలి. సర్వతోముఖంగా నా దేశం అభ్యుదయం సాధించాలి. క్రైస్తవుడు హిందువుగాగానీ, బౌద్ధుడుగాగానీ, కానక్కర్లేదు. హిందువుగాని, బౌద్ధుడుగాని క్రైస్తవుడిగా కానక్కర్లేదు. ప్రతీ వ్యక్తీ ఇతరుల భావాలను ఇతర మతాల సారాన్ని గ్రహిస్తూ తనదైన వ్యక్తిత్వాన్ని నిలుపుకొని అభివృద్ధి సాధించాలి.

పూజ్యత, పవిత్రత, త్యాగం ఇవి ప్రపంచంలో ఏ మత సంస్థకో, ప్రత్యేకమైన హక్కులు కావు. ప్రతి మతమూ లోకోత్తర చరిత్రులైన పురుషులను స్త్రీలను ఉద్భవింపజేసినదే. ఇలా స్పష్టమై ఉండగా, ఎవరైనా తమ మతమొక్కటే సుస్థిరంగా నిలచి, ఇతర మతాలన్నీ నశించాలని భావిస్తే అలాంటి మందమతుల అవివేకానికి మనసారా పరితాపాన్ని వ్యక్తం చేసుకుంటున్నాను" అన్నారాయన.

కావలసింది కలహం కాదు. సహకారం. అన్యమత ధ్వంసం కాదు. వాటి ఆశయాలను గ్రహించాలి. శత్రుత్వం కాదు. శాంతియుత సమన్వయం అవసరమని మతకేతనాల మీద లిఖించే రోజు త్వరలోనే వచ్చి తీరుతుందన్నారు. (విశ్వమత సభలో నాలుగో ఉపన్యాసంలోని వాక్యాలివి. ఈ మాటలు ఏ మతం వారికైనా హితబోధలే. శాంతిసామరస్య సందేశాలే. స్వామి ఆశించిన రోజు ఎప్పుడొస్తుందో. మనదేశ గొప్పతనాన్ని చాటడంతోపాటు, విదేశీయుల జీవన విలువలనూ గుర్తెరిగి స్వీకరించాలనే విశాల దృక్పథం స్వామిది. విశ్వమానవుడి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే సర్వమానవ విజ్ఞానతత్త్వం స్పష్టంగా ప్రకటించిన నిజమైన తత్త్వవేత్త, దీరోధాత్త వ్యక్తి వివేకానందులు.

**(16వ పేజీ తరువాయి)** అలాంటి జ్ఞానం పైన పేర్కొనబడిన ప్రతి గ్రంథాన్ని స్పృశిస్తే దొరుకుతుంది. ఎలాగైతే చూస్తేకాదు, స్వీటును తింటేనే రుచి తెలుస్తుందో చూస్తేకాదు చేస్తేనే యోగి అవుతాడో' అలాగే ఫలాన గ్రంథం అని తెలిస్తే కాదు. దానిని చదివి, దానిలో సారాన్ని ఆస్వాదించి, జీర్ణించుకొని ఆచరిస్తేనే ఆ అనుభూతి తెలుస్తుంది. కాబట్టి కేవలం గ్రంథాలు చదువుతేనే లాభం లేదు. అందులోని సారాన్ని అనుభవిస్తేనే ఉంది లాభం. అందుకే పెద్దలు "Book Reading gives allergy Experience gives energy" అన్నారు. కాబట్టి పై గ్రంథాలన్ని కూడా కొంచెం శ్రమతో సేకరించి అధ్యయనం చేయాలి. వాటిల్లోని మకరందాన్ని త్రాగాలి. విభిన్న అనుభవాలను, అనుభూతులను పొందాలి. ప్రతి ఇంటిలో ఉండదగిన పై గ్రంథాలన్నియు కూడా మంగళప్రదమైన ప్రాతఃకాల పూజ్యనీయ పదార్థాలు అనుగ్రహ (Benevolence) పేటికలు. ఆ ఇంటిలోని జీవులు దైవస్వరూపులు (మానవుడు – మనస్సు)గా మార్చే శక్తి సాధనాలు ఆ గ్రంథాలు.

అంచేత జ్ఞానార్జన చేయాలనుకునే ప్రతి ఒక్కరు ముఖ్యంగా గ్రంథాలయ సిబ్బంది చదవదగినవి. అందుకు కారణం–మనం పుస్తకాలను ఇతరులను చదువమని చెప్పేవాళ్ళం. పుస్తకాలను తెప్పించి, అందించేవాళ్ళం. మనంగనుక ముందుగా వాటిని చదివి, మీరు కూడా చదవండి అని చెప్పినట్లయితే వాటిపట్ల ఆసక్తి కలిగించగలము. ఎందుకంటే వాటిల్లోని సారం మనం గ్రహించాము కనుక హృదయం నుండి వచ్చేమాటలు శుద్ధమై, శక్తిగా శ్రోతల హృదయాంతరాళాలలోకి వెళ్లాయనెడిది సత్యం. దయచేసి అందరూ గ్రంథాలు చదవండి – చదివించండి.

# ప్రపంచ కవిత్వ దినోత్సవం

**ఉన్నట్టుండి గాలి స్తంభిస్తుంది. లేదా ఉవ్వెత్తున వీస్తుంది. చెట్ల ఆకులు రాలిపోతాయి. పిచ్చుక గూళ్లు చెదరిపోతాయి. రహదారులు చీలిపోతాయి. ప్రశాంతతకు భగ్నం అవుతుంది. జీవిత ధ్వంసం. అస్తిత్వం కోసం, ఆకలిపోరాటం, బతుకుకోసం వేట, సుఖం కోసం వేట, తనను తాను వేటాడే మనస్తత్వం. మనకు ఉనికి ప్రశ్నార్థకమవుతూంది. నిత్యం అన్వేషణ. ఉదయం మెలకువ నుంచీ రాత్రి నిద్రపోయే వరకూ ఏం చేస్తున్నామో తెలియని జీవితం. మానసిక మృత్యు విధ్వంసం. వీటిని అధిగమించి జీవన విధానం నిర్మాణం, తపన విశ్వవిశాల కవులలో విదితమవుతుందనే కేంద్ర అకాడమీ కార్యదర్శి కృత్తి వెంటి శ్రీనివాసరావు తలంచారు.**



జ్యోతిప్రజ్వలన చేస్తున్న కవి జార్జి విశ్వనాథ్ ప్రసాద్, తివారీ చంద్రశేఖర్ కంబార

## కవులకు ఎల్లెలు లేవని నిరూపించిన ఓ తెలుగు వెలుగు శ్రీనివాసరావు సారథ్యం!

కేంద్ర సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో మార్చి 21 నుంచి 24 వరకు నాలుగురోజులపాటు న్యూఢిల్లీలో జరిగిన ప్రపంచ కవిత్వోత్సవంలో వినపడ్డ గొంతులు ప్రపంచంలో నెలకొన్న కల్లోలాన్ని కళ్లముందు పరిచాయి. జీవితంపై, సమాజంపై ప్రతిఘటిస్తూ మనల్ని మనం ప్రశ్నించుకుంటూ, చుట్టూ ఉన్న పరిస్థితులను ప్రశ్నిస్తూ కవిత్వం రాసేది మనమేనా? ఆకుల్ని, పూలను, పచ్చిక బయళ్ళను, వెన్నెలను, సూర్యకిరణాలను జీవితంలోకి ఆహ్వానిస్తూ వాటిద్వారా వేదనపంచుకునేది మనమేనా? లేక ప్రపంచంలో ఇంకా ఎవరైనా ఉన్నారా? అన్న సందేహాలేమైనా ఉంటే వాటిని పటాపంచలు చేసింది ఈ ప్రపంచ కవిత్వోత్సవం. తన ఆరు దశాబ్దాల పయనంలో సాహిత్య అకాడమీ మొట్టమొదటిసారి చేసిన ఈ ప్రయోగంలో వివిధ దేశాల కవులు, భారతీయ కవులు ఒకే గొంతును పంచుకున్నారు. తమ అస్తిత్వాలను పరస్పరం అవగాహన చేసుకున్నారు. సమాజాలు వేరు కావచ్చు. పరిస్థితులు వేరు కావచ్చు. భాషలు వేరు కావచ్చు. కాని మన జీవితాలు ఒక్కటే! సంఘర్షణ ఒక్కటే! మన సంక్లిష్టత ఒక్కటే అని నిరూపించినదీ ప్రపంచ కవిత్వోత్సవం.

ప్రపంచ సాహిత్యం కొంతమందికి కొత్తది కాకపోవచ్చు. ఇలియట్, టెన్నిసన్‌లనే కాదు, నెరుడా, వోలెసాయెంకాల, పాలస్తీనా, లాటిన్ అమెరికా, ఆఫ్రికా, శ్రీలంక పోరాటాల్ని మనం కవిత్వీకరించాం. భారతీయ సాహిత్యంలో ముఖ్యంగా కవిత్వంలో ఉన్న విశిష్టత విభిన్నత ప్రత్యేకత ప్రపంచంలో ఎంత మందికి ఎరుక? మన సమాజంలో ఎన్ని పోరాటాలు జరుగుతున్నాయ్. ఎన్ని సంఘర్షణలు జరుగుతున్నాయ్. ఎన్ని కవితలు ప్రతిఫలిస్తున్నాయ్? ఎవరికి తెలుసు? చాలామంది విదేశీయులకు భారతీయకవిత్వం అంటే నోబెల్ గ్రహీత రవీంద్రనాథ్ టాగోర్ మాత్రమే తెలుసు. అందుకే ప్రపంచ కవిత్వోత్సవంలో శివారెడ్డి, మంగ్లేష్ దబ్రాల్, రామచంద్రన్. శివప్రకాష్, షఫిల్ షౌక్, బాలచంద్ర నేమాడే, ట్రీకిన్ కాఫ్‌నిజామ్ కవితలు చదువుతున్నప్పుడు విదేశీకవులు నిశ్చేష్టులై వింటూ ఉండిపోయారు. ప్రపంచ కవితకు భారతీయకవిత ఎక్కడా తీసిపోదన్న విషయం విస్పష్టమైంది.

కేంద్ర సాహిత్య అకాడమీ ఆరు దశాబ్దాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రపంచ కవిత్వోత్సవం నిర్వహించాలన్న ఆలోచన రావడం, దాన్ని విజయవంతంగా

# కవిత్వానికి హద్దులు చెరిపేశాం

**– కృత్తివెంటి శ్రీనివాసరావు**

సాహిత్య అకాడమీ ప్రస్థానంలో ఆరు దశాబ్దాలు పూర్తయిన సందర్భంగా ఈ కవిత్వోత్సవాన్ని నిర్వహించాలని చాలా కాలం నుంచీ ప్రయత్నిస్తున్నాం. ఆలోచన వచ్చిందే తడవుగా కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖను సంప్రదించాం. ఈ ఆలోచన చాలా బాగుందని వారు కూడా ప్రోత్సహించారు. కనీసం అయిదారుసార్లు సమావేశమైన తర్వాత దీన్ని ఎలా నిర్వహించాలో నిర్ణయించాం. ప్రపంచానికి భారత అస్తిత్వాన్ని తెలిపిన స్వామి వివేకానందుడి 150వ జయంతిని ఎలాగూ మనం జరుపుకుంటున్నాం. అంతేకాక భారతీయ సాహిత్యానికి ప్రపంచ గుర్తింపు తెచ్చిన రవీంద్రుడు నోబెల్ పురస్కారాన్ని అందుకుని కూడా నూరేళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా కవిత్వోత్సవాన్ని కూడా నిర్వహిస్తే బాగుంటుందనుకున్నాం. వెంటనే సచ్చిదానందన్, శ్రీకాంత మహాపాత్ర వంటి ప్రముఖులతో కమిటీ వేశాం. ప్రపంచ కవితాదినం సందర్భంగా ఈ కవిత్వోత్సవాన్ని ప్రారంభించాలని వారు సూచించారు. దేశవిదేశాల్లో ఉన్న అత్యుత్తమ కవులను సంప్రదించాం. దాదాపు 22 దేశాల నుంచి లబ్ధప్రతిష్టులైన కవులు మా ఆహ్వానాన్ని మన్నించారు. అన్ని ఏర్పాట్లూ ఆగమేఘాలపై పూర్తిచేశాం. ఇప్పటివరకూ సాహిత్య అకాడమీ ఏర్పాటైనప్పటినుంచీ ప్రపంచ కవులందర్నీ ఒకే వేదికపై తీసుకువచ్చే ప్రయత్నం జరుగలేదు. ఒక్కో దేశం నుంచి కవులు, రచయితలు వచ్చారు కాని, ప్రపంచ స్థాయిలో అందరు కవులను ఒకేసారి భారతదేశానికి పిలిపించడం ఎన్నడూ జరుగలేదు. ఇదొక బృహత్తర కార్యక్రమం. ఈ ఘనత నాది ఒక్కడిదేకాదు. ఆలోచన వచ్చిందే తడవుగా దాన్ని అమలుచేసేందుకు సాహిత్య అకాడమీ అధ్యక్షుడు విశ్వనాథ ప్రసాద్ తివారీ, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర కంబార అన్ని విధాలా ప్రోత్సాహాన్నందించారు. లబ్ధప్రతిష్టులపైన భారతీయ కవులు అందుకు దోహదం చేశారు. సాహిత్య అకాడమీలో నా సహచరులు రాత్రింబవళ్ళు పనిచేశారు. విదేశీ కవులు, భారతీయ కవులకు ఉచిత రీతిలో ఆతిథ్యాన్ని అందించగలిగాం. ఇంత గొప్ప కార్యక్రమాన్ని నేను కార్యదర్శిగా ఉన్నప్పుడు నిర్వహించడం నాకు ఎంతో సంతోషంగా ఉంది. భారతీయ కవిత్వం ప్రపంచంలో ఏ కవిత్వానికీ తీసిపోదు. కాళిదాసు, భవభూతి, వాల్మీకి, వ్యాసుడు, హర్షుడు మొదలైన సంస్కృత కవులే కాక వివిధ భాషల్లో అత్యుత్తమ కవులు మనసాహిత్యంలో ఉన్నారు. ఆధునిక సమాజంలో అత్యంత ప్రామాణికమైన రీతిలో కవిత్వాన్ని అందిస్తున్న గొప్ప కవులు ఎందరో ఉన్నారు. ప్రపంచ కవులు మనవారిని చూసి అచ్చెరువొందారు. అదేవిధంగా మన వారూ ప్రపంచ కవుల కవితారీతులను తెలుసుకునే అవకాశం కలిగింది. దీని వల్ల మనం కవిత్వానికి సరిహద్దులను చెరిపేయగలిగాం. భారతీయ కవిత్వ ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లగలిగాం అన్న తృప్తి మనకు కలిగింది.

# లేఖ

**శ్రీమాన్ రామారావుగారూ!**

ప్రతిమాసం ప్రముఖాంధ్రలో అమూల్యమైన వ్యాసాలను, మీ సంపాదకీయాలను చదివి సంతోషిస్తున్నా.

పత్రికను వ్యయప్రయాసలతో నిర్వహిస్తున్నారు. నేనూ అలాగే, Secularism Combat, Bharatiya Pragna, TeTs & Society అనే Journals ను 20 సంవత్సరాల నుండి నడుపుచున్నా. తెలుగు విద్యార్థి, కమ్మవైభవాలకూ ప్రతినెలా వ్యాసాలు, జవాబులు వ్రాస్తున్నా. భరతదేశం, సనాతన ధర్మాలు, Islamists, Christians, R.N.I.s, (Residents non Residents), దిగ్విజయసింగ్ (ప్రభృతులు) Marksits, Secularists, ల దాడికి వాడిపోతున్నాయ్. బుద్ధిలేని 'విద్య' తో క్రొత్తతరాలు దేశభక్తిని, ధర్మనిరతిని, కోల్పోయి, విదేశీ అనుకరణ, నవీనత అనే భావనతో, మన సంస్కృతికి, వారసత్వానికి దేశానికి దూరమౌతున్నారు.

విద్యాగంధంలేని విదేశీవనిత, బుద్ధిమాంద్యుడైన ఆమెపుత్రుడు, R.N.I.ల దాసత్వంతో మనల్నేలుచున్నారు. 2014లో ఎన్నికలు, ధర్మాధర్మాల మధ్య జరుగబోయే కురుక్షేత్ర సంగ్రామం కావాలి. ధర్మశక్తులు నరేంద్రమోడి నాయకత్వంలో విజయం పొందాలి.

Pensioner లా ఇవ్వగలిగిన కానుకను (రూ.1116) స్వీకరించమనవి.

భగవంతుడు, మీకు తెలుగువారి సేవలో, భారతీయాన్ని పునః ప్రతిష్ఠాపనలో, ఆయురారోగ్యాలనిచ్చుగాక.

భవదీయుడు

**– డా॥ త్రిపురనేని హనుమాన్ చౌదరి**

మొదట నేనెరిగిన పేరు ప్రసాదరాయకులపతి. అప్పటి మద్రాసుగా పేరున్న చెన్నయ్‌లో శ్రీ పిరాట్ల వేంకటేశ్వర్లుగారు కృష్ణాపత్రిక దర్బారు నిర్వహించారు. అందు ప్రముఖ కవులెందరోపాల్గొని కర్ణపేయంగా కృష్ణరాయబారంలోని గద్య పద్యములు నొప్పారంగా చెప్పినా, నా దృష్టిని ఆకర్షించినవారు ప్రసాదరాయ కులపతి. అటు పిమ్మట విశ్వయోగి విశ్వంజీగారు ప్రియశిష్యునిగా వారి లాలనను పొంది, వారి జన్మదిన సభలకు వెళ్ళడం, వారి జన్మదినవైభవ సభలకు శ్రీ ప్రసాదరాయకులపతిగారే అధ్యక్షవహించడంతో వారి ప్రేమను పొందడం జరిగింది. మొదట విశ్వమందిరంలో విశ్వయోగిని దర్శించడానికి వెళ్లినప్పుడు అడ్వకేట్ రామారావుగార్ని తోడు యిచ్చి 'కులపతి'గారింటికి నన్నూ, నాకు తోడుగా వచ్చిన మా పెద్దబ్బాయిని ఆయన వారింటికి తీసుకుని వెళ్ళగా– వారు ప్రశాంతవదనంతో– ఉదయాద్రిపై అరవిచ్చిన మన్దారం వర్ణంలా ఉన్న కుంకుమబొట్టుతో ఉన్న వారి మోమునందు మా బామ్మ కొలిచే బాలా త్రిపురసుందరి కనిపించింది. విశ్వంజీ ఏ ఉద్దేశంతో పంపించారో తెలియదు.

ముందు ముందువారి అనుగ్రహం నాపై పరిపూర్ణంగా కలుగడానికై ఉంటుంది.

గుంటూరులోని వారు 'కులపతీ'యని, బయటివారు ప్రసాదరాయ కులపతియని పిలవడం, వారి పూర్ణనామధేయం నాకెరుక కాలేదు. ఆరువేల నియోగ కుటుంబమని మాత్రమే తెలుసు. డా॥ పొత్తూరి వేంకటేశ్వరరావుగా 'యతి కులపతి' గ్రంథం చదివిన తరువాత తెలుసుకున్నాను. పూర్ణ నామధేయం పోతరాజు వెంకటలక్ష్మీ వరప్రసాదరావు అని తెలిసింది. ఈ రాజు/ అన్న ఇంటి పేరు చివరది నియోగీవర్యులకే ఉంటాయి.

అమలు చేయడం అంత సులభం కాదు. ప్రభుత్వపరంగా ఉన్న ఎన్నో అడ్డంకులను అధిగమించి ఈ కవిత్వోత్సవాన్ని విజయవంతం చేయడం సాహిత్య అకాడమీ అధ్యక్షుడు విశ్వనాథ్ ప్రసాద్ తివారీ, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర కంబార, కార్యదర్శి, మన తెలుగువాడు కృత్తి వెంటిశ్రీనివాసరావు, సచ్చిదానందన్, శ్రీకాంత మహాపాత్రవంటి గొప్ప కవుల తోడ్పాటు లేకపోతే సాధ్యమయ్యేదేకాదు.

ఈ కవిత్వోత్సవానికి 'సబద్' అని పేరుపెట్టారు. సబద్ అంటే ఏమిటి? సంస్కృత పదం శబ్దమా? అటు వంటప్పుడు శబ్ద్ అని అనొచ్చుకదా? కబీర్ సబద్ అనే ప్రయోగంచేశారు. శబ్ద్ అంటే పదం, స్వరం, ధ్వని ఏదైనా కావచ్చు. కాని కబీర్ తన వాణికి సబద్ అని పేరుపెట్టి సామాన్య ప్రజానీకంలోకి తీసుకు వెళ్ళారు. కేంద్రసాహిత్య అకాడమీ దాన్నే ప్రపంచ కవిత్వోత్సవానికి ఉపయోగించుకుంది.

భారతదేశంలో గత శతాబ్దంలో గొప్పమేధావులైన స్వామి వివేకానంద 150వ జయంతి, విశ్వకవి రవీంద్రనాథ్ టాగోర్ నోబెల్ పురస్కారం శతవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కవిత్వోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి కె. శ్రీనివాసరావు తన ప్రారంభోపన్యాసంలో తెలిపారు. ప్రపంచంలోని వివిధ సమాజాల్లో వేగంగా వస్తున్న మార్పులు ముఖ్యంగా యువతలో మారుతున్న ఆలోచనా ధోరణి రీత్యా కవిత్వ పునరుజ్జీవనం జరగాలన్న ఆకాంక్షను ఈ కవిత్వోత్సవం నెరవేరుస్తుందని అధ్యక్షుడు విశ్వనాథ్ ప్రసాద్ తివారనీ అన్నారు. మన ప్రపంచాలు వేరైన మన కవితలకు సరిహద్దులు లేవని ప్రముఖ హిందీ కవి ముఖ్య అతిథి కున్వర్ నారాయణ్ చెప్పారు. మొట్టమొదటిసారి ప్రతిష్ఠాత్మకమైన రీతిలో ఒక అంతర్జాతీయకార్యక్రమాన్ని నిర్వహించడం అకాడమీకి గర్వకారణమని ఉపాధ్యక్షుడు, ప్రముఖ కన్నడ కవి చంద్రశేఖర కంబార చెప్పారు. తర్వాత ప్రపంచ కవిత్వోత్సవంలో వచనానికి బదులు కవితలు గుబాళించాయి.

## నిర్వాసిత కవి జార్జి

ప్రపంచ కవిత్వోత్సవం తొలి కవిత హంగేరియాలో 1958లో జరిగిన అంతర్యుద్ధ బాధితుడు జార్జి జిటర్స్‌ది కావడం విశేషం.


Beautiful City - Beautiful Hotel



DO NOT MISS

Foreverar your Serivice in the Heart of Visakhaparnam

HOTEL Daspalla

Suryabagh, Visakhapatna - 520 020, A.P., India.
Ph : 2564825 (6 Lines), 2563141 (4 Lines), Fax : 91-0891-2562043
E-mail : dspvizag1@rediffmail.com, Visit us at : www.daspallahotels.com
Call National Toll Free No. : 1800-425-4225

ధర రూ. 1000/- మాత్రమే

ఇంద్రజాల తాయత్తు

Indrajal Thayath

ఇంద్రజాల మొక్కలు అరుదుగా లభించే సముద్రపు మొక్కలు. పేరుకు తగినట్లే ఈ మొక్కలకు అద్భుత శక్తులున్నాయి. దీని ప్రస్తావన, శక్తి గురించి రావణ సంహిత, విశ్వసార, దావరతంత్ర మొదలగు అనేక పవిత్ర గ్రంథాలలో వివరింపబడివుంది. ఈ ఇంద్రజాల తాయత్తును ధరిస్తే ఆర్థిక ఇబ్బందులు ఒక కొలుక్కి వస్తాయి. మొండి బాకీలు వసూలౌతాయి. ఎప్పుడో తర్వాత రావలసిన పదవి, ప్రమోషన్, ధనలాభం ఇప్పుడే దక్కుతుంది. రాజకీయనాయకులు, ఉద్యోగస్తులు, అధికారులు, వ్యాపారస్థులు, విద్యార్థులు, అవివాహితుల ఈ ఇంద్రజాల తాయత్తును ధరిస్తే వారి జీవితంలో ఊహించని మార్పులు సంభవిస్తాయి. కుటుంబంలో మనశ్శాంతి కలిగిస్తుంది. ఈ తాయత్తు ధరించిన వారిపై ఎవరూ చేతబడి చేయలేరు.



మల్లంపల్లి రామలింగ శాస్త్రి

భక్తిటుడే పవిత్ర సామాగ్రి పరిశోధన నిలయం
Bakthitoday Pavithra Saamagri Parisodhana Nilayam
Balabharathi Nilayam, 49/21A, Rangarajapuram Main Road, Kodambakkam, Chennai - 600024
*T&C Apply
Ph. : 044-24837505, 09840259871
Visit : •www.bakthitoday.blogspot.com •www.indiamart.com/bakthitoday-pavithra

# త్రిపురనేని గోపీచంద్‌గారి తాత్విక ప్రస్థానం

## డా॥ త్రిపురనేని హనుమాన్ చౌదరి



ప్రఖ్యాత రచయిత శ్రీ త్రిపురనేని గోపీచంద్ యొక్క శతజయంతి ముగింపు సందర్భంగా భారత ప్రభుత్వపు తపాలాశాఖ వారు, గోపీచంద్ గౌరవార్థం ఒక తపాలా బిళ్ల ముద్రించి వాడుకలోకి తీసుకువచ్చారు. 1987లో గోపీచంద్ గారి తండ్రి కీ॥శే॥ రామస్వామి చౌదరిగారి గౌరవార్థం కూడాఒక స్టాంప్‌ను తీసుకువచ్చారు. తండ్రి, తనయుల పేరిట పోస్టల్ స్టాంప్ రావడం కేవలం నెహ్రూ కుటుంబంలోనే జరిగింది. కవిరాజు రామస్వామి చౌదరిగారు నాస్తికవాదిగా, హేతువాదిగా, సంఘ సంస్కర్తగా, మూఢవిశ్వాసాల వ్యతిరేకిగా, విద్యా ప్రబోధకునిగా తన పాండిత్యాన్ని, రచనా చాతుర్యాన్ని, వాగ్ధాటినీ ఉపయోగించి తెలుగునాట, విశేషించి కృష్ణాగోదావరీ పరివాహక ప్రాంతాల్లో ఒక ఆలోచనా చైతన్యాన్ని, విద్యాపిపాసను ఉద్భవింపజేశారు. ఆ తండ్రిగారి గురుత్వమే గోపీచందును బాల్యం నుండి 'ఎందుకు' అని ప్రశ్నించే ఆలోచనా పరునిగా, నిత్య సత్యాన్వేషిగా, తాత్వికునిగా, రచయితగా,సినిమా దర్శకునిగా, నిరంతర విద్యార్థిగా, రూపొందించింది. భౌతిక, హేతువాదాలకు తండ్రి ప్రేరకుడయితే, ఉన్నవలక్ష్మి నారాయణ పంతులుగారు, ఆధ్యాత్మిక స్పృహ, ఆలోచనలకు చిన్నతనంలోనే గోపీచంద్‌ను ప్రభావితం జేశారు.

సమాజంలోని అసమానతలకు, బీదతనానికి, కొన్నివర్గాలు మాత్రమే ఆర్థిక, పాలనాధిక్యాన్ని పారంపర్యంగా హస్తగతం జేసుకుంటానికి, బహుజను నిస్తబ్ధతకు, స్త్రీల న్యూనతకు స్థితిగతులెలా ఏర్పాటయ్యాయి అనే విషయాలనాలోచించి, అధ్యయనం జేసి, విశ్లేషించి, కథలూ, నవలలూ, వ్యాసాలూ, నాటికలూ, సినీ నటుల సంభాషణలు, సినీ ఇతివృత్తాలు, రేడియో ప్రసంగాల ద్వారా ప్రజలను ఆలోచనా పరులుగా చేశారు. ఇవన్నీ ఒకే రాజకీయ, సాంఘిక, తాత్విక సిద్ధాంతపు చట్రంలో జరుగకుండా, కాలంతరంలో గమనించిన అనుభవాలు, దేశవిదేశాల్లో జరుగుతున్న రాజకీయ సాంఘిక, పాలనావ్యవస్థ పరిణామాలు, దైనందిన జీవితంతో శాస్త్రసాంకేతిక ప్రగతి తెస్తున్న మార్పులూ, గోపీచంద్ యొక్క తాత్వికతను మారుస్తూ వచ్చాయి. అందుకే ఆయన నాస్తికవాదిగా, హేతువాదిగా, సమాజవాదిగా మానవతా వాదిగా అరబిందుని దివ్యజీవితవాదిగా పరిణతి చెందారు. ఒక వయస్సులో ఒక రాజకీయ, తాత్విక 'ఇజం' విశ్వసించి, వాస్తవాలను గమనించక ఆ 'ఇజ'? చట్రంలో ఇరుక్కుపోయిన వివిధ పూర్వాశ్రపు సహచరులు గోపీగారిని, నిలకడలేని వ్యక్తి అన్నారు. సత్యాన్వేషి గోపీ వారిని పట్టించుకోలా, నిరశించలా. తన 'తత్వవేత్తలు' పుస్తకంలో ప్రథమ భాగానికి పీఠికలో ఇలా వ్రాశారు : ఏదో ఒక తత్వవేత్త గ్రంథం చదువులర చేతుల్లోకి వచ్చినప్పుడు, మిగిలినవారేమంటున్నారో తెలుసుకోకుండానే, దానిని ప్రశంచి నమ్మటయో, విమర్శించి తెగడటమో జరుగుతుంది" కమ్యూనిజం బహువ్యాప్తంగా విసర్జింపబడినా, మార్క్స్ - లెనిన్ - స్టాలిన్ - మావోలను వల్లెవేసేవారు ఆ సిద్ధాంతం మతంలో ఇరుక్కున్న వారి మాదిరిగా, ఇరుక్కుని ఉంటున్నారు.

గోపీచంద్ 33 తత్వవేత్తల చింతనలను స్పష్టంగా, క్లుప్తంగా వ్రాశారు. కారల్ మార్క్సు, బెర్ట్రండ్ రసెల్, షోపెన్ హోర్, జాన్ స్టూ అర్ట్‌మిల్, సూన్ ఛూ, శంకర, రామానుజ, మధ్వ, దయానంద, మాన వేంద్రనాథ్‌రాయ్, ఆనీ బీసెంట్, రాధాకృష్ణ.. ఇత్యాదుల ఆధ్యాత్మిక, రాజకీయ, భౌతిక, సాంఘిక తత్వాల అధ్యయనం, వాటిని గురించి విమర్శనాత్మకంగా ఆలోచించి, నిత్య జీవితసత్యాలతో, సమస్యలతో వాటి యదార్థతను, అంచనా వేస్తూ, వాటి వెల్తురులో తమ రచనలను సాగించారు. పాత్రలను చిత్రీకరించారు.

గోపీచంద్ పాశ్చాత్యుల భౌతికతత్వాన్ని, భారతీయుల ఆధ్యాత్మికతత్వాన్ని పరిశీలించి, ఇంద్రియాతీతమై, హేతువాదనియమితతను మించిన పాశ్చాత్య మేధావుల ఇటీవల ప్రయోగా ధారిత భావాలను ప్రస్తావించి ఇలా వ్రాశారు. 'పాశ్చాత్యులిప్పుడిప్పుడే ఈ పరిశోధనలలో (టెలిపథి, మరణించినవారితో మాట్లాడటం, భవిష్యత్తును చెప్పడం) అడుగుపెట్టారు. మన పూర్వులు ఈ రంగంలో ఏనాడో సమగ్ర పరిశోధన చేసినట్లు కనిపిస్తుంది. ఈ శక్తులను అభివృద్ధి చేసుకోవడానికి యోగసూత్రాలు నిర్మించబడినై. పతంజలి యోగసూత్రాల్లో సిద్ధులను పొందటం తెలియజేయబడింది. (పుట 422, తత్వవేత్తలు పాశ్చాత్యులు ఇప్పుడు కనిపెట్టిన శక్తులకంటే ఈ సిద్ధులు గొప్పవి ఇంకా. ముందుకుపోయి, గోపీ ఇలా వ్రాశారు : ఈ శక్తులలన్నిటినీ మన మహర్షులు పొందినట్టే కనిపిస్తుంది. మన తత్వవేత్తలకు ఈ శక్తులన్నీ కరతలామలకములే. ఇతర దేశ తత్వవేత్తల్లో ఎక్కువమంది ఎంత బ్రహ్మాండమైన తాత్విక నిర్మాణాలకు కారకులైనా, మనస్సును దాటి వెళ్ళినట్లుగానీ, మనస్సుపై అంతస్తుల స్పృహను పొంది తాత్విక నిర్మాణానికి పూనుకున్నట్లుగాని కనిపించదు... మన తత్వవేత్తలు పాశ్చాత్య తత్వవేత్తలకంటే సత్యానికి చేరువగా ఉన్నట్లు అని పిస్తుంది".. "సత్యం అవగాహనం కావాలంటే మానసిక అవధులను అధిగమించాలి. అలా అధిగమించినప్పుడు మరో శక్తి ఉద్భవిస్తుంది" అని భగవద్గీతలోని, 'ఇంద్రియాణి పరాణ్యాహురింద్రియేభ్యః పరంమనః మనసస్తు పరా బుద్ధిర్యో బుద్ధేః పరతస్తుసః ॥ (భగవద్గీత III-42) అనే ఉపదేశాన్ని గోపీచంద్ గుర్తుచేస్తారు. ఈ అధ్యయన, విశ్లేషణ, ఆలోచనల పర్యవసానమే గోపీచంద్ గారి తాత్విక పరాణామం; నాస్తిక, హేతువాదాలను దాటి, అరవిందుల దివ్య జీవిత సిద్ధాంతానికి చేరుకోవడం.

ప్రగతిశీల, వామపక్షీయ, హేతువాద, పాశ్చాత్య విచారధారాభిలాషులు- భారతీయ సంస్కృతిని, సమాజవ్యవస్థనూ, మూల్యాలను తెగనాడుతారు. గోపీకూడా ఒక దశలో అలా తెగడినవారే. పట్టాభిగారి సోషలిజం. పనిలేని మంగలి ఇత్యాదివాసాల్లో (సమాలోచన వ్యాసాలు ఎనిమిదవ సంపుటం) సోవియట్‌ను ప్రశంసించడం, కమ్యూనిజాన్ని నిరశించిన మీనూ మసానీ వంటి వారిని గేలి చేయడం చూస్తాం. కాని ఉత్తరోత్తరా వ్రాసిన తత్వమసి, రచ్చబండ నాటికల్లో, పూర్వ దృక్పథానికి భిన్నమైన భావాలను చూస్తాం. ఉదాహరణకు 'మనది ప్రతి వస్తువూ పరబ్రహ్మ స్వరూపమే అని చెప్పే సంస్కారం'. 'సర్వం ఖల్విదం బ్రహ్మ' అన్నంత మాత్రాన భిన్నత్వానికి చోటులేకుండా పోలేదు. మన సంస్కారంలో, సృష్టిలో భిన్నత్వంముంది, ఏకత్వము ఉంది. ఈ రెంటిలో ఏది లేదనుకున్నా దృష్టిపరిమితమే అవుతుంది. అందుకనే భిన్నత్వంలో ఏకత్వం చూడగలగటం మన మహర్షులు ఆదేశం అయింది. మనం భిన్నత్వాన్ని అంగీకరించడం ద్వారా నియంతృత్వానికి స్థానం కలుగనీయకుండా చేసుకుంటున్నాం. ఏకత్వాన్ని అంగీకరించడం ద్వారా సంఘం చిన్నా భిన్నం కాకుండా కాపాడుకోగలుగుతున్నాం. అంటే నియంతృత్వంలో ఉన్న అపాయాన్నీ, ప్రజాస్వామికంలో యున్న, అపాయాన్నీ మనకు సోకకుండా వాటిలో ఉన్న మంచినే అనుభవంలోకి తెచ్చుకోగలుగుతున్నాం. భారతీయ సాహిత్య సంపద ప్రసాదించిన జ్ఞానంలో తమ విశ్వాసాన్ని గోపీ పై వాక్యాల్లో చాటారు. (పుట 327, ముగింపు : రచ్చబండ)

'తత్వమసి' అనే నాటికలో అంతర్మథనం, నిరంతరం సముపార్జించుకుంటున్న జ్ఞానాన్ని ఎలా వినియోగించుకోవాలి అని 'నేను' అనే పాత్రతో చెప్పిస్తారు గోపీ ఇలా : "ఒకప్పుడు చేతనారహితంగా యున్న నీకే చేతనం వచ్చింది. ఒకప్పుడు జ్ఞానరహితంగా యున్న నీకే జ్ఞానం కలిగింది. నీకు కల్గిన జ్ఞానంతో సుఖ దుఃఖాలను ఏర్పరుచుకున్నావు. నీకు కల్గిన జ్ఞానంతో నీ పరిణామానికి అవరోధం కల్పించే దుష్టశక్తుల్ని నిర్మూలించుకొంటున్నావు. నీకు కల్గిన జ్ఞానంతో సుఖ ప్రాప్తికీ, దుఃఖ నివృత్తికీ యత్నిస్తున్నావు. ఆ గమ్యస్థానాన్ని చేరడానికి అవసరమైన శక్తులను నీకు కల్గిన జ్ఞానంతో నీవే కల్పించుకుంటున్నావు". (పుట 234, ఏడవ సంపుటం). గోపీచంద్ గారి జ్ఞానగమనం ఎలా సాగిందో, ఏగమ్యానికి చేరుకుంటూ తమ రచనల ద్వారా మనకు సందేశాన్నిచ్చారో, వారి వ్రాతల్లో నుంచి విస్తృతంగా వాక్యాంశాలను పైన పొందుపరచి చూపించాను. సత్యశోధన భారతీయులకు మన మహర్షులిచ్చిన ఉపదేశం. ప్రతి ఒక్కరూ స్వయం కృషితో, సాధనతో చేయవలసిన పని, భర్తృహరి యొక్క ఈ సుభాషితం మనకు మార్గదర్శనం చేస్తుంది.

**తెలివియొ కింత లేని యెడ దృప్తుడనై కరిభంగి సర్వమున్**
**దెలిసితి నంచు గర్వితమతిన్ విహరించితి దొల్లి యిప్పుడు**
**జ్ఞల మతులైన పండితుల సన్నిధినించుక బోధిశాలినై**
**తెలియని వాడనై మెలంగితిన్ గతమయ్యె నితాంతగర్వమున్**
**అధిక సత్యానికి అర్థ సత్యాలు. అబద్ధాలకు తల ఒగ్గాలి.**

# వరంగల్లులో పుట్టి పెరిగిన వైశ్యవంశ కులోద్భవుడు మిమిక్రీ సామ్రాట్ నేరెళ్ళ వేణుమాధవ్!

## -ధ్వని అనుకరణ (మిమిక్రీ) కు అంతర్జాతీయ ఖ్యాతిగొనివచ్చిన ఆర్యవైశ్య కులతిలకమ్-



ఆర్యవైశ్యులు ఐశ్వర్య, వ్యాపారకారాధులే కాదు. అరవైనాలుగు కళల్లోనూ వారు ఆరితేరినవారు! ఒకసారి చెన్నయ్‌లోని ఐ.ఐ.టి. ప్రాంగణం డా॥ సర్వేపల్లి రాధాకృష్ణయ్య ఉపన్యసిస్తున్నారు. దూరాన్నుండీ మైకులో విన్న నేను ఈ కంఠం యెక్కడో విన్నాను. యెక్కడ విన్నాను చెప్మా? అని సాలోచన చేస్తున్నారు.

ఇతః పూర్వమీ ధన్‌ధన్‌వంటి ఫిరంగి మోతల వాగ్విభవవైచిత్ర గంభీరధ్వని నెక్కడ వినియుంటానోనని, ఐదు సంవత్సరాల వెనక్కు మన చెన్నపట్నం కార్పొరేషను డిప్యూటీ మేయర్ (కాంగ్రెసు పాలన కాలంలోనివాడు) డా॥ కె.వి. స్వామి తోడల్లుడు వేణుమాధవ్‌కదా యని స్పురణకు వచ్చింది. మద్రాసులోని ఆర్యవైశ్యులతో చెలిమి గరిష్టపడడానికి– అప్పటి కాంగ్రెస్ (అసలైన కాంగ్రెస్) ఆంధ్ర విభాగానికి వైశ్యకుల రాజకీయ తిలకుడు కీ॥శే॥ పి. సుబ్బారావు కార్యదర్శి ఈ ఇరువురే అప్పుడు నాకు నేతల్లా కాదు, రెండునేత్రాల్లా ఉండేవారు.

ఆనాడు ఆనాటి కె.వి. స్వామి యింట్లో వేణుగోపాల్న్ చూచి, ఓ ప్రదర్శనలో పండిత నెహ్రూ డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ కంఠ స్వరాన్నలాగే వినిపించారు. ఆనాటి సభలోనే అనుకంటా ఈ ధ్వని అనుసరణ మన పురాణాల్లోనే ఉందనీ, 'రామాయణ'లో 'హా లక్ష్మణా! సీతా!' అంటూ మారీచుడు పలికిన ఉదంతాన్ని చెప్పారు. అలాగే భారతంలో భీముడు మాయా ముసుగు వేషంలో ద్రౌపది స్వరాన్నను సరణ చేసారు. ఈయే స్వల్ప పనిచితుడే అయినప్పటికినీ ధ్వని సామ్రాట్టనిపించుకుంటాడనుకున్నా. వైశ్యుడైనా వ్యాపార దృష్టికి ప్రధాన్య మివ్వకుండా, 'ధ్వని అనుసరణ'కే తన పూర్తి జీవితాన్ని వినియోగించు మిమిక్రీ నొక కళగా మలచిన కీర్తి నేరెళ్ళ వేణుమాధవ్‌కు దక్కుతుంది.

'హరికథ'కు ఆదిబొట్ల నారాయణదాసుడెలా ఆద్యుడను కుంటున్నామో 'ధ్వని అనుసరణ' (మిమిక్రీ) కళకు నేరెళ్ళ వేణుమాధవ్‌నే ఆద్యుడనుకోవాలి. కన్యకా పరమేశ్వరి త్యాగభావం, ఆర్యవైశ్యులందు 'రాగ' భావాన్ని, త్యాగభావాన్ని, భాగ్య సంపదనూ, దాన, నిదాన, అవధాన, అద్భుత ఆధ్యాత్మ భక్తిఖ్యతలని సిద్ధింప చేసింది. రాజకీయము నందు కూడా వారు రాణించారు. ఆలనలో రాణించారు. విద్యాప్రకాశానందగిరి వంటి భాగవతోత్తములు ప్రభవించారు.

ఆనాటి పెండేకంటి వెంకటసుబ్బయ్య నుంచీ ఈనాటి కొణిజేటి రోశయ్య వరకూ పరిశీలించి చూచినప్పుడు గవర్నరు పదవులను కూడా అలరించారు. అలరిస్తున్నారు. ఇంకెందరు ఆర్యవైశ్యులు గవర్నరు పీఠాన్నలంకరిస్తారో?

ధ్వనిసామ్రాట్టుగా ప్రభవించిన వాడు, నాకు తెలిసినంతవరకూ నేరెళ్ళ వేణు మాధవుడే! మాధవుడు వేళ్ళను వేణువున స్వర సరసములందు లయింపచేస్తే, యీ వేణుమాధవుడు తన వేళ్ళను ధ్వని అనుసరణ చేస్తే తనకుతానే సాటి యనిపించాడు.

దీర్ఘాయుష్మాన్ భవ! అంటూ ప్రముఖాంధ్ర ఆశీర్వదిస్తున్నది.

మిమిక్రీ కళను ప్రపంచ వ్యాప్తం చేసిన తొట్టతొలి తెలుగు కళాకారుడు పద్మశ్రీ నేరెళ్ళ వేణుమాధవ్, మనదేశంతోపాటు పలు ప్రపంచ దేశాల్లో వందల ప్రదర్శనలు ఇచ్చారాయన. మిమిక్రీ కళాకారులకు కొత్త ఆలోచనలు, పద్ధతులు కల్పించడంలో స్ఫూర్తిగా నిలిచారు. ఉత్తరభారతంలో మిమిక్రీలో అగ్రేసరుడుగా అందరూ చెప్పుకునే జానీలివర్‌తో సహా పలువురు కళకారులకు వేణుమాధవ్ ఆదర్శంగా చేసుకొన్నారు. ప్రత్యక్షంగా ఆయనవద్ద మిమిక్రీ నేర్చుకున్నవారితోపాటు ఎందరెందరో ఏకలవ్య శిష్యులు కూడా ఉన్నారు. 1947లో తన 15వ ఏట నాగయ్య తదితర వెండితెర వేల్పుల స్వర అనుకరణతో వేణుమాధవ్ స్వర అనుకరణ ప్రారంభించారు. శబ్ద చిత్రాలతో ఉధృతి, ఉద్వేగ అనుభూతిని అందించటంలో ఆయన సాటిలేని మేటి అయ్యారు. తెలంగాణాలోని ఓరుగల్లు బిడ్డగా తెలుగుతనానికి సాంస్కృతిక రాయబారిగా వేణుమాధవ్ ఎదిగిన క్రమం మిమిక్రీ చేసేవారికి చూసేవారికి తెలుసుకోదగిన మార్గదర్శనం చేసింది.

గంభీరంగా మాట్లాడే పృథ్వీరాజ్‌కపూర్‌తో ఎకసెక్కాలాడే మహమూద్, కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ ఛందస్సుతో చెప్పే పద్యాల ధాటితో తలపడే కాళోజీ, హిందీగాయకుడు ముఖేష్, మన కర్నాటక సంగీత విద్వాంసులు, ట్వింకిల్ ట్వింకిల్ లిటిల్ స్టార్‌ని పెడితే ఎలా ఉంటుంది వంటివి ఆయన కల్పనాసృష్టిలో నవ్వులు పూయించాయి. యుద్ధ సమయంలో నిధి సేకరణ కోసం ఎన్టీ రామారావుతో పర్యటించినప్పుడు ఆయన వెంట రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్‌లా వేషం ధరించి, ఆయన ప్రసంగించిన ప్రసంగం పలువురి ప్రశంసలందుకున్నది.

ఆకాశవాణి స్కిట్‌లతో ఇంటింటా నవ్వులపంట పండించారు. ఒకే గొంతులోంచి ఆర్ద్రత, మార్దవం, గంభీరం, జీర, ఖంగు ఖంగు పీలగా, నంగిగా, మృదువుగా, సున్నితంగా చెప్పి చూపించడంతో వేలవేల స్వరాలు కితకితలు పెట్టించాయి. షేక్స్పియర్ ఇంగ్లీషు నాటకాల్లోని 37పాత్రలు, వారి మాటల తీరు, 'మెకన్నాస్ గోల్డ్' సినిమాలో బంగారు గనుల కోసం గుర్రాల చేజింగ్ సన్నివేశాలను ఆయన శబ్దచిత్రాలుగా వినిపించారు.

ఐక్యరాజ్యసమితి వారి ఆహ్వానంతో అన్ని దేశాల వారి ముందు చిత్రవిచిత్రంగా అనుకరణ ప్రదర్శన మిమిక్రీ మోడల్ అయింది. అన్ని సాంస్కృతిక సంస్థలు, రాష్ట్ర కేంద్రప్రభుత్వాలు సత్కరించడంతో బిరుదులు, పురస్కారాలు, గౌరవ డాక్టరేట్‌లు ఆయనను వరించాయి. సులువుగా, అనువుగా ఎలాంటి వేదికమీదైనా ఎంతసేపు అయినా హాయిగా, జోరుగా నవ్వించి ప్రేక్షకులందర్నీ ఉల్లాసంతో తేలికపడేలా చేసే విద్య, కళ కోరుకున్నవారందరికీ అబ్బాలని బోలెడు ప్రయత్నాలు చేశారు.

65 సంవత్సరాలుగా వినోదాల వెల్లువలో సరికొత్త తరంగాల్ని సృష్టిస్తున్న ధ్వన్యనుకరణ సామ్రాట్, పద్మశ్రీ డాక్టర్ నేరెళ్ళ వేణుమాధవ్ 80వసంతాల సందర్భాన ఆయన శిష్యకోటి ఘనంగా తమ గురుబ్రహ్మకు వరంగల్‌లో చేసిన ఘనసత్కారం అప్పటికీ యిప్పటికీ మన మనః ఫలకాలపై నిలిచిపోయింది. **(సశేషం)**

## అంచెలంచెలుగా ఎదిగిన అమృతహృదయుడు
# డా॥ జయంతి సత్యనారాయణమూర్తి
## శ్రీరామచంద్ర మెడికల్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్



శ్రీకాకుళం జిల్లా (ఉత్తరాంధ్ర)లోని శ్రీకూర్మంలో దశావతారాల్లోని విష్ణుమూర్తి శ్రీకూర్మం (తాబేలు)గా వెలసిన దివ్యక్షేత్రం. ఆ దివ్యక్షేత్రంలో జయంతి వారింటపుట్టిన శ్రీరామచంద్రుడు జయంతి శ్రీరామ్. ఆ ఊరిలోనే ప్రాథమిక విద్యాభ్యాసం కొనసాగించి, సాహితీక్షేత్రమైన రాజమహేంద్రవరంలో ఉన్నత విద్యాభ్యాసమొనరించి విశాఖపట్టణంలో ఎం.బి.బి.యస్. పట్టానందుకుని, మద్రాసు వచ్చి వైద్యవృత్తిని ప్రారంభించిన శ్రీరామ్ పేరు తగినట్లు ధర్మలోలుడు. వైద్యుడు హస్తవాసికలవాడై ఉండాలని పెద్దల ఆర్యోక్తి. ఆ ఆర్యోక్తిని సత్యం చేసిన డా॥ జయంత్ శ్రీరాముని అనుంగు కుమారుడే డా॥ జె.ఎస్. ఎస్.ఎన్. మూర్తి. తండ్రిబాటల్లో ధర్మపథంలో నడుస్తూ, పెరంబూరులోని రావుబహదూర్ కలవల కణ్ణన్ చెట్టి పాఠశాలలో ప్రాథమిక మాధ్యమికోన్నత విద్యల నభ్యసిస్తూ, శ్రీమాన్, ఉభయ భాషా విద్వాన్, ఉత్తమ చిత్రోద్వాన్ ఎస్. దశరథరామిరెడ్డి ప్రియశిష్యుడైనాడు. జయంతి శ్రీరామ్ పుత్రుడూ, శిష్టవశిష్టుడైన దశరథరాముని శిష్యుడైన శ్రీరామ ప్రభావమే మద్రాసు కీల్పాక్ మెడికల్ కాలేజీలో వైద్య పట్టానందుకునేట్టు చేసింది. ఆ చిత్తాతో పెరంబూరులోని రైల్వే ఆసుపత్రిలో వైద్యునిగా చేసింది. థర్మామీటర్, స్టెతస్కోపులు పట్టిన వేళావిశేషమేమో– పాసింజెర్ రైలులా గాకుండా, ఎక్స్‌ప్రెస్ రైలులా పయనం చేస్తూ, మనదేశమేలిన బ్రిటిష్ దొరల లండన్‌కేగి, తిరిగి వచ్చి, ఎన్నెన్నో హృదయపరిశీలన చేసిన వాడై నందున కార్డియాలజిస్టు (హృదయచికిత్స– శస్త్ర చికిత్సల ఉభయ చికిత్సల కర్తగా) భరతదేశానికి వచ్చాడు. తన జనకుడు శ్రీరాముడూ, విద్యాగురువు వశిష్ఠశ్రేష్ఠులుండే చెన్నయ్‌కే చెంగుచెంగున వచ్చాడు.

చెన్నయ్ ఊరిలో ఊరికే ఉన్నాడా? ఉండలేదు. చిన్నారుల హృదయ శస్త్రచికిత్సాధ్యయనం కోసం, బ్రిటిష్ మెడికల్ కౌన్సిలు వారి పిలుపుపై లండన్ వెళ్లి– అక్కణ్ణుంచీ అమెరికా, న్యూజిలాండ్‌లన్నీ చుట్టి చుట్టి – రాయప్రోలు వారు దేశభక్తిని ప్రోది చేసిన జాతీయగీతం – **ఏ దేశమేగినా, ఎందుకాలిడినా పొగడరా నీ తల్లి భారతిని** అంటూ పొగడడమే కాకుండా, తిరుగుపరుగులా చెన్నయ్ వచ్చి స్థిరపడ్డ వైద్య ఘనాపాటి జయంతి ఎస్.ఎస్.ఎన్. మూర్తి. ఆయన సుహృదయం హృదయ చికిత్సా శస్త్ర చికిత్సల కేంద్రమైంది. డా॥ మూర్తీ ఆయన సతీ రమణి వనజ కూడా డాక్టర్లే. తండ్రీ కొడుకుల ఉభయత్వం. భార్యాభర్త డాక్టర్ ఉభయత్వమైంది. వెరశి – చెప్పాలంటే మూర్తి కుటుంబం డాక్టర్ల కుటుంబం. డాక్టర్ జేఎస్ఎన్‌మూర్తి చేసిన సేవలకు సర్వత్రా గుర్తింపు లభించింది. అందుకు ఆయన పురస్కారాలు, బాధ్యతలూ, కారణం.

### భారతీయ హృద్రోగ సొసైటీ ఆఫ్ ఇండియా శాశ్వత సభ్యుడు.

అమెరికాలోని ఉదరకోశ కళాశాల, అమెరికా అంతర్జాతీయ హృద్రోగకళాశాల, భారతీయ ఎలక్ట్రో ఫిజియాలజీ (ఎఫ్ఐఎస్ఈ) కళాశాల, అమెరికా హృద్రోగకళాశాల యందు పలు గౌరవసత్కారాలను అందుకున్నారు. తమిళనాడు ప్రభుత్వం 2001 సంవత్సరం ఈరోడ్‌లో నిర్వహించిన అంతర్జాతీయ 55వ ఇంటర్ నెన్షనల్ కార్డియాలజీ సదస్సులో ఈయన ఉత్తమ లెక్చరర్‌గా అవార్డు పొందారు.

మద్రాసు నార్త్ వెస్ట్ రోటరీక్లబ్ **ఒకేషనల్ ఎక్సలెన్సీ** అవార్డుతో, రోటరీ ఇంటర్‌నేషనల్ సంస్థ **పాల్ హరీష్ అవార్డు**నిచ్చాయి, ఎస్‌డీ రెడ్డి కళాపీఠం 2010లో డాక్టర్ సంజీవి అవార్డుతో, లండన్‌లో ఎఫ్ఆర్‌సీపీ డిగ్రీ (2010 నవంబర్) వంటివెన్నో పొందారు. ఎంతో పేరుప్రఖ్యాతులు గడించినా, నిరుపేదలకు ఉచిత వైద్యం చేయాలనేదే లక్ష్యం అని డాక్టర్ జేఎస్ఎన్ మూర్తి చెప్పారు. ఆ మార్గంలో దాతల నుంచి నిధులు సేకరించి ఒక స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటుకు సన్నాహాలు చేసారు. ఆయన ఇంటి వద్ద చిన్న క్లినిక్ ద్వారా నిరుపేదలకు ఎలాంటి రుసుము తీసుకోకుండా చికిత్స చేస్తున్నారు. అంతేకాకుండా ఉచిత వైద్యశిబిరాలు, రక్తదాన శిబిరాల సేవల్లో మమేకం అవుతున్నారు. ఇదే చెన్నపట్టణంలో సాధారణ వైద్యునిగా ప్రవేశించి, శ్రీరామచంద్రా మెడికల్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలయ్యారు.

ఇంకెన్ని పదవుల నధిష్టించనున్నారో! **దేశానికి ప్రధానామాత్యుడైనా, తల్లికి బిడ్డడే అన్నట్లు ఒదిగి ఉండే స్వభావం** సద్వైద్య శిరోమణి జేఎస్.ఎస్.ఎన్. మూర్తి ఎన్నో ఎత్తులకునెదిగి వయసు ముదిమి లేవీ దరికి చేరనీయకుండా – అనునిత్యమూ ఉదయ సూర్యునిలా భాసిల్లాలని ఆశీర్వదిస్తున్నాం. మా ఆశీస్సులు అక్షఅం పొల్లుపోకుండా దక్షతగా రక్షణ యిస్తాయని, యివ్వాలనీ అన్నవరంలోని వీర వేంకట సత్యనారాయణ మూర్తికి వేడికోలూ, విన్నపమూ!

## బాదం రామస్వామి లేరనడం బాధాకరం!



ఆత్మీయుడు. తెలుగుసినిమా దీప్తి నొందడానికి భాగ్యనగరంలో స్టూడియో, సంగం సినిమా థియేటర్లను నిర్మించి, ఎందరో నిర్మాతలకు చేయూతనివ్వడం ఒక ప్రక్క, బిల్డర్‌గా మరోప్రక్క చక్కని వసతులుగల కృష్ణా హోటల్స్ నిర్మించడం, విద్యా విజ్ఞానాభివృద్ధికి– దానధర్మాలకు పేరెన్నికగన్న బాదం రామస్వామి మరణవార్త నన్నెంతో కలచివేసింది.

నగరాలకు వచ్చిన తరువాత ఉన్న ఊరును అందరూ మరచిపోతారు. బాదం రామస్వామి మాత్రం అటువంటివాడు కాదని, తన గ్రామాన్ని సకల వసతులతో సమృద్ధికరంగా తీర్చిదిద్దిన ధన్యజీవి నూరు సంవత్సరాలు నిండుజీవనం చేయగలడని భావించాను. 90 ఏండ్లు నిండు జీవితం కలతలు లేకుండా గడిపారు.

ఆయనకు ఒకే కుమార్డు. పేరు బాలకృష్ణుడు. అతని పేరుననే హోటల్ నడుస్తుంది తండ్రికి మించిన గుణశీలి. బాదం బాలకృష్ణకు– ఆ వంశాంకురాలకూ, సిబ్బందికీ నా సంతాపమును తెలియజేస్తున్నాను. – గోటేటి

# వి.యస్. రమాదేవి ప్రథమవర్ధంతి!

## -ప్రముఖాంధ్ర' మనసుల్లో దాగిన అనర్ఘరత్నం!-

కర్ణాటక గవర్నరుగా ఉండే సమయంలోన రాజ్‌భవనమునకు ఆహ్వానించి, ప్రముఖాంధ్రను ప్రస్తుతిస్తూ, నన్ను అభినందించిన తొలి తెలుగు మహిళా గవర్నరు కీర్తి ఆమెదే. గవర్నరుగా ఉంటూ తన వేతనమునుంచీ (అడగకుండగనే, ఓ పోషక చందా పంపించిన ఖ్యాతీ ఆమెదే! ఆమె ఎన్నో తొలిమహిళగా, రాజ్యసభ కార్యదర్శి గాను, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్‌గాను పనిచేయడం వరకూ పరిమితంగానే తెలుసుగానీ- రచయిత్రిగా ఆమె కలం సరళా సుమనస కవిత్వమందించినట్లు తెలియదు.

వీయస్సుర రమాదేవిగారితో తొలి ముఖపరిచయం – ఆమె కర్ణాటక గవర్నరుగా ఉన్నప్పుడే రాజభవన్ కలుసుకోవడం నిండడకుండ తొణకదు- అన్నట్లు ఆమె రచయిత్రి, కవయిత్రీనని కూడా చెప్పలేదు. రాజ్‌భవన్లో కలిసినపుడామెయొక కులీనగృహిణీగానే కనిపించారు. ఆడంబరం చూపలేదు. ఆ చీరకట్టూ రవికపైని నిండావేసుకున్న పమిటా- నాపై ఎ దుర్గాబాయి దేశ్‌ముఖ్‌నో, సరోజినీ నాయుడినో, మా అమ్మ, మా పినతల్లులను చూచినంతటి ఆనందం కలిగి రెండు చేతులూ ముకుళితములై నమస్కరించాయి. అందుకు ప్రతిగా, ఆమె వదనం వందితమైన చిరునగవునే, ఓ తెలుగు బంతిపూవును చూచిన తృప్తీ, సంతృప్తీ కలుగజేసింది.

ఏఁవి నగవు! ఏఁవి నిరాడంబరత, ఏవీఁ నిరుపమానమైన ప్రసన్నత- హోటల్‌కు వచ్చిన తరువాత-

**నేను భావాల భవంతిని**
**ఊహల ఊటను - అనుభవాల అంతస్థును**
**ఆకాశపు అనంతాన్ని - పూరేకుల మృదుత్వాన్ని**
**అవధులు లేని క్షమను - హద్దులు లేని ఓర్మినీ**
**విశాల విశ్వ ఆ ఖ్యాతిని - పర్వత శిఖరపు నునుపిని**
**చిట్టడవుల చిక్కదనాన్ని - కార్చిచ్చుల వేడిమిని**
**వెన్నెల తెలుపును - నీటి తరంగాల తీవ్రతను**
**గాలి తరంగాల తీవ్రతను-**

-అని ఒకానొక పత్రికలోని ఒకానొతన్ను తాను నిర్వచించుకున్నట్లు అభివ్యక్తీకరించింది. ఆమె అంతటి గంభీర సుస్వాంతనయే!

కానీ కార్చిచ్చుల వేడిమిని- నీటి తరంగాల తీవ్రతని- అని చెప్పుకోవడంలో అంగీకరించలేక పోతున్నాను. వృత్తుల్లో ఆ గంభీరత నామె తప్పనిసరిగ ప్రకటించేదేమో కానీ- విశిష్టమహిళగా, ఉన్నతోద్యోగిన, నిరంతరాన్వేషిణిగా- ఆమె మానవ, మహితాశీలి.

1934 సం॥ములో పశ్చిమగోదావరి జిల్లాలోని చేబ్రోలులో వడపట్ల వేంకటసుబ్బయ్య, వేంకటరత్నమ్మల అనుంగు పుత్రికగా 15 జనవరి 1934లో సంక్రాంతి పండుగకు- ఒకరోజు వెనుక- ఈ సంకురాత్రి కన్నియ జన్మించింది.

ఇరవైయేట వి.యస్. రామావత్‌గా వివాహం జరిగింది. జిల్లా కేంద్రమైన ఏలూరులో, హైదరాబాద్‌లో ఆమె మాధ్యమిక, ఉన్నత విద్యాభ్యాసములు జరుగుతుండగానే ఆమె కళా సాంస్కృతిక కార్యక్రమాల్లో ఆసక్తి పాల్గొనడమే కాదు రంగస్థల నాటక ప్రదర్శనల్లో పాల్గొని నటించిన వైభవమున్నది.

ప్రతీ ఉన్నత తెలుగు వ్యక్తిగా ఆమెఎంఎఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎంలు చదివి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా పనిచేసిన అనుభవం ఉన్నది. ఆమె వెనుక భర్త రామావతార్ బలిమి, ప్రేరణా ఉన్నది. ఇరువురి పేరుల్లోని ఆరమా-రమానామశబ్ద ప్రభావమేమో! ఇక ఆమె వృత్తిపర విధుల్లో ప్రభావం చెప్పనవసరం లేదు. ఉపరాష్ట్రపతి అబీద్ అన్సారీ, ప్రధానిగా పనిచేసిన అతుల్ బిహారీ వాజ్‌పేయి ఆమెను LEGALLUMINARY అనే వారు. రాష్ట్రపతి కె.ఆర్. నారాయణ రమాదేవిని ప్రత్యేకంగా పిలిచి, అప్పటి కేంద్ర ఎన్నికల కమీషనర్ అస్వస్థులై ఉన్నపుడు రమాదేవిని కేంద్ర ఎన్నికల కమిషనర్ని చేసారు.



కర్ణాటక గవర్నరు గిరికి పూర్వము హిమాచల్ ప్రదేశ్ గవర్నరుగా పనిచేసారు. స్థలాభావంతో ఆమె ఉద్యోగప్రవృత్తులనుగానీ, సాహితీరంగ సేద్యాన్ని గానీ నేను స్పృశించలేదు. ఆమెనొక కవితను చూచి విషణ్ణుడనయ్యాను

**నేను హృదయపు విశాలతను**
**మదిలోని మమతను**
**శరీరపు శూన్యాన్ని**
**ఆత్మలో ఏకత్వాన్ని-**

-అని వ్రాసిన కవిత నన్ను కలచివేసింది. ఈ ఏప్రిల్ 17 (నా వ్యాసము యీరోజే వ్రాయబడింది.) ప్రథమ వర్ధంతి యనగానే నా కళ్ళు అశ్రుజల పూరితములయ్యాయి.

ఆమె వదనారవిందము, వందనీయమైన పలుకరింపు, ప్రజ్ఞ, ఉపజ్ఞ, అభిజ్ఞలోకృతజ్ఞతలన్నీ రమాదేవి కూడానే వెళ్ళిపోయాయా! 2014 ఏప్రిల పదిహేడవేడా నను అనానందదుఃఖితుణ్ణి చేసావే. ఇక కలం సాగలేదు. మనలో ఆమె కవితాహాలం ఎన్నో జ్ఞాపకాలను సంతరింపజేసింది. రమాదేవి కర్ణాటక గవర్నర్‌గా ఉన్న ర(మ్యా)మాదేవి పదవీకాలం ముగిసే ముందు వ్రాసిన ఉత్తరం భద్రంగా పదిలపరచుకున్నాను.

> శ్రీ గోటేటి గార్కి
>
> మీరెంతో ఆప్యాయతతో వ్రాసిన ఉత్తరం అందింది. నా పదవీ కాలం పూర్తి కావచ్చింది.
>
> మీ'గీతలు' చదువుతున్నాను. ఏ కవితకైనా భావం ముఖ్యం. అది మీ కవితల్లో పుష్కలంగా వుంది.
>
> మీ 'ప్రముఖాంధ్ర' పత్రికను నెలనెలా పంపుతున్నందుకు ధన్యవాదాలు. పట్టుపట్టిన విక్రమార్కుడిలా ఎన్ని బాధలున్నా పత్రికను నడుపుతున్నారు. అది చాలా ప్రశంసనీయం. ఇక వుంటాను — రమాదేవి
>
> 27/7

**ఒరుల తప్పులెన్నుట పాడి కాదు; ఈ 'మే' సంచికలో చాలా తప్పులు దొరలినవి! మీరు తప్పులు చేయకుంటే చాలు, దేశం బాగుపడుతుంది.**

# భారత స్వాతంత్ర్య సమర వీరోచితనేతగా నేతాజీ సుభాష్‌చంద్రబోసునే పేర్కొనాలి!



బ్రిటిషువారు గాంధీగారి అహింసా పోరాటానికి బెదిరి వెళ్ళరని, సాయుధ పోరాటాన్నే చేయాలని నేతాజీ సుభాష్ చంద్రబోసు 40,000ల మంది దేశభక్తి అంకితపరులైన సైన్యాన్ని హిందూఫౌజుగా తయారు చేసారు. అంతక్రితం అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షునిగా గాంధీజీ ప్రతిపాదించిన పట్టాభిగారిపై నేతాజీపోటీచేసి విజయులయ్యారు. అహింసా పోరాటంతో ఉద్యమం విజయం సాధించదని, హింసను నెదుర్కోవ డానికి వీరోచితవిధానం హింసేనని కాంగ్రెసు నుంచి వైదొలగారు.

దేశాభిమానంతో పెక్కుమంది సైనికులు బోసు సైన్యంలో ప్రవేశించి బ్రిటిషు దళాల నెదుర్కొనే సాహసం చూచి- భవిష్యత్తులో భారతదేశం పాలించడం సాధ్యంకాదనే నిర్ణయానికి వచ్చారు. నేతాజీ సైన్యం దేశం కోసం ప్రాణాలర్పించే ధీరత్వం కలవారనీ, వారికి ఎదురుగా బ్రిటిషు సేనలను సమీకరించి యుద్ధం చేయడం సాధ్యంకాదనే నిర్ణయానికి రావడం – ఓ కారణం (వచ్చే సంచికల్లో వివరాలు చూద్దాం)

# త్రిమతాచార్యులుగా ఆధ్యాత్మికత స్పృశించిన ఆచార్యత్రయం ఒకే భావన స్పృశించారు!

## - చిత్, అచిత్ పరమాత్మల సంబంధంలో పరమార్థం ఒక్కటే -





దేవాత్మాది ధర్మంగల శరీరాలన్నీ బ్రహ్మాత్మకమైనవే! స్థిర అస్థిర చర అచర ధరాల భూతములన్నిటిలోనూ ప్రాణం ఉన్నది. విజ్ఞాన శబ్ద వ్యాచ్యుడైనవాడు నరుడు. కాబట్టి – ఆ నరుని మనస్సు భగవంతునివైపు త్రిప్పడానికి, విద్యత, విజ్ఞత, వివేకత విచక్షణతలను నేర్పడానికి వేదానుష్టానం అవసరం. అయితే అందరూ వేదానుష్టానం చేయగలరా– అందుకే ఆదిశంకర భగవత్పాదులు శివ– వైష్టవ అబేధంతో – శివకేశవుల ఆరాధనము చేయడమే గాకుండా లలితాదేవీ స్వరూపమైన దుర్గ, కనకదుర్గ, సరస్వతి లక్ష్మిగౌరీ స్వరూపియైన పార్వతులను కూడా స్తుతిస్తూ స్తోత్రరత్నాల సంపదను జనానికి అందించారు. అవన్నీ అనుష్టించి చెప్పడం గానీ, వాఖ్య తాత్పర్యములను వివరించడానికి విష్ణుమహేశ్వర తత్వం విభాజ్యమైంది. ఆదిశంకరభగవత్పాదుల బోధనలను అద్వైతమన్నారు. భగవద్రామానుజుల బోధనలు విశిష్టాద్వైతమైంది. మాధవాచర్యుల మతం మధ్యేమార్గంగా వెళ్ళింది. అందెక్కువగా కృష్ణుడు, రాఘవేంద్రుల ఆరాధన వస్తుంది. ఆ రాఘవేంద్రులు రామపంచక పరివారాన్ని ఆరాధించారు. ఆదిశంకర భగవత్పాదులు, భగవద్రామానుజులు ఆచార్యులు సంచారం చేసినంతగా– మాధవాచార్య సంచార ప్రభావం అనేకానేక శాఖ రూపాలుగా వర్ధిల్లింది. వారు శిష్యగణాన్ని నేత్రఘనంగా భావించారు. ఈ ముగ్గురు ఆచార్యుల కారణంగానే సనాతన ధర్మవైశిష్ట్యం పొందింది. ఇతరమతాల ధోరణికి అడ్డుకట్ట వేసింది. ఈ త్రిమూర్తులూ, త్రిమతాచార్యులే కాదు త్రిభాష్యకారులు! వీరికి వందన సహస్రములందిస్తున్నాం.




'జయా' వసంతానికి– దోసిట పుష్పాలు పట్టండి! పురోహితుల ఆశీర్వాదం పొందండి– ఉగాది మహాయుగ తల్లి చేతి, వేప చేదు, తీపి, వగరు, పులుపులవంటి ఆరురుచులు గల ఉగాది పచ్చడి తిని 'జయ' నామమును గుర్తెరిగి– పది సంవత్సరాలలో పడిన కష్టాలు,అరిష్టాలు! కాయాకూరా వరి, నూనె నెయ్యాది ధరవరుల పెరుగుదల రూపాయి విలువ (కానీలు లేవుకదా) పైసా విలువ లేకుండా పోయిందని గుర్తించి తెలివిగా ఓటేసి ఉంటారనే అస్మదీయుల భావం; లేనిచో తదీయులైన మీరు తద్దినాలు పెట్టుకోలేని దిగజారుడు స్థితికి వస్తారు. మీకే తద్దినాలు పెట్టేవారు వస్తారు. జాగ్రత్త!



# అచ్చ బంగారువు అంటాం - మేలిమి బంగారం అంటాం! మేనే బంగారమంటాం! వంశమే బంగారుదైతే - వుమ్మిడి పుత్తడి వుత్తడి అంటాం!

## శ్రీహరిని రంగారు బంగారు మేల్మి బంగారమందాం!



వుమ్మిడి శ్రీహరి



వుమ్మిడి ప్రశాంత్



వుమ్మిడి అజయ్

భరతభూమి బంగారు భూమి! భూమిలో బంగారం ఉంటే భూబకాసురలు మింగేస్తారనేమో, బంగారు తల్లి భువనైకమాత 114 సం॥రా లనుంచీ బంగారు శ్రేష్ఠి వంశీకుల చేతుల్లో భద్రంగా నిలిచింది. పుత్తడి వన్నెతగ్గకుండా, వుమ్మిడి వంశీకులు నాణ్యత తగ్గకుండా నాగరికతానుసారంగా ఆభరణాలు చేసి, వుమ్మిడి వారు బంగారు శకానికి ఆద్యులయ్యారు. గోవిందుని అనుగ్రహబలంతో గోవిందప్పవీథి కూడలిలో ప్రారంభమైన యీ సంస్థ నగల వ్యాపారం త్యాగ రాజనగర్‌లోని పానగల్ పార్కు కూడలిని బంగారు కడలి చేసిందంటే బంగారు శ్రేష్ఠి వంశీకులు వుమ్మిడి శ్రీరాములు శ్రేష్ఠి పుత్రులలోని శ్రీహరిశ్రేష్ఠి- వారి కుమారులు అజయకుమార్, ప్రశాంత్ లిరువురిని వుమ్మిడి బంగారు శ్రీహరి సన్సు జ్యువెలరీని పేర్కొనాలి. ఎప్పటికప్పుడు, ఏ సమయానికి తగినట్లు సూర్య కాన్తి ప్రభవింపచేసే కెంపు, శశాంకునికి ప్రతీకమైన ముత్యము, శుక్రుని ప్రభవింపజేసే ముఖ్య రాశీరత్నాలు. మరకతపచ్చలు నీలరత్నాలు పొదిగిన ఆభరణాలు – భరతఖండస్త్రీల ప్రధాన సింగారములు. దోషగుణరహిత రత్నాలను స్వర్ణాభరణంలోను, నాసికాభరణంగానూ, కర్ణాభరంగాను, పాపిడి జడపాయ లందు ధరించి వాటిని సాంప్రదాయపరంగా, మారుతున్న కాలానికణువుగా, ప్రత్యేక రీతులందు అనుభవప్రాభవం కలవారి వద్దనే తీసుకోవాలి. ఇటు విద్య లోనూ, అటు వృత్తి ప్రాజ్ఞతలోని తీర్చిదిద్దినతరంలో వుమ్మిడి శ్రీహరి ప్రత్యేకత వేరు.

**తగరు బంగరు నగలు**
**తొగల తేజః కాంత సిరులు**
**రజిత పళ్ళెరంబున**
**పసిడి నగలు పరిచిన**
**సిరుల మాలక్ష్మి మీ యింటను**
**శ్రీహరి భూషణము కదా!**

–యని – ఎర్రగా బుర్రగా వ్యాపార మెలకువగల అజయ్‌కుమార్ మృదుభాషణలు వినడానికే– నేను తరచుగా వారి షోరూమ్‌కు వెడుతుంటాను. నొవ్వని నొప్పించని శ్రీహరి సంభాషణా చతురతను పుణికిపుచ్చుకొన్న వాగ్విభవ వణిక్ప్రముఖుడని అజయ్ ఘట్టిగా చెప్పవచ్చు. శ్రీహరి పుత్రుడూ, శ్రీరాములు శ్రేష్ఠి పౌత్రుడు కదా! శ్రేష్ఠ స్వభావం సంతరించకుండా వుంటుందా?

కుమారులిరువురికీ –వన్నె తరుగని వుమ్మిడి ప్రత్యేకత, నిజాయితీ నికార్సుతనాలను పరిశీలించడానికి– ఇరువురి కుమారులు అజయ్‌కుమార్, ప్రశాంత్‌ల ఆధ్వర్యంలో నిర్వహింపబడుతూన్న రెండు వుమ్మిడి బంగారు శ్రీహరి సన్సు. ప్రకృతి షోరూమ్‌ల సోయగాలు తొలిప్రొద్దు భానుని పసిడి కిరణాలు.

ఇంట ఇలవేల్పయిన వ్యాపారాన్ని ఓ ఆలయంలా తీర్చిదిద్దుతున్న శ్రీహరునికి అజయ్, ప్రశాంత్ రెండునేత్రాలు. ఇరువుర్నీ వ్యాపారనేతలుగా తీర్చిదిద్దిన అమేయ కృషీవలుడు శ్రీహరి వుమ్మిడి పుత్తడి.

ఎప్పటికప్పుడు వినూత్న సేవింగ్సు విధానాన్ని, ఖాతాదారుల శక్తికి తగినట్లుగా రూపొందించడంలో వీరిదో ప్రత్యేకత, వివేకత. అక్షరీకరించలేని ఆత్మీయత విపులీకరించలేని బంగారు వ్యాపార విజ్ఞత! వుమ్మిడి బంగారు శ్రేష్ఠి వంశీకులు విస్తృతపరిచారు. వుమ్మిడి శ్రీహరి బంగారు వ్యాపారంతోబాటు విద్యావ్యాప్తికి తన సేవలు విస్తరిస్తూ, కుమారులిరువుర్నీ అజయ్‌కుమార్, ప్రశాంతులను తన కన్నా మిన్నగా తీర్చిదిద్దారు. త్యాగరాజనగర్‌లోని ప్రముఖ పానగల్‌పార్కు కూడలి చేరువనే ఉన్న నాగేశ్వరరావు రోడ్‌లో వుమ్మిడి బంగారు శ్రీహరిసన్సు, ముచ్చటగా చెప్పాలనుకుంటే VBBS జ్యువెలర్స్ నిర్దుష్టంగా కని పిస్తుంది. రెండు మూడు అంతస్థులు గల యీ శీత సువర్ణరజితాభరణ సౌధంలో ఎప్పటికప్పుడు సాంప్రదాయ ఆభరణాలను అత్యంత నమ్మికమన్నిక, సరసమైన ధరవరులలో, శాశ్వత ఖాతాదారులతోబాటు, ఎప్పటికప్పుడు వచ్చే కొనియోగదారులను, ప్రియభాషణలతో ఆకర్షింపగల ప్రజ్ఞా, ఉపజ్ఞలు అజయ కుమార్‌లో అధికంగా ఉన్నాయ్.

వుమ్మిడి వంశీకులందరూ వైష్ణవభక్తులు. వీరందరికీ అలిమేలు మంగా సమేత వేంకటేశ్వరుడు ఆరాధనీయుడు, ఆ ఆరాధనా భావంతోనే ఎన్నో ఆలయాలకు ఆభరణాలూ, కవచాలు, కలశాలకు రూపులు దిద్దారు.

వ్యాపారంతోబాటు దానశీలత– ఇప్పటి తరంలో పొదవి ఉండడం విశేషం!

వుమ్మిడి బంగారు శ్రీహరి సన్సు ఉనికి, ఉన్నతిని యెఱుక పరచడమే ఈ వ్యాస ప్రధానాంశము.

### హరి అలంకార ప్రియుడు శ్రీహరి సిరిభూషిత్వ చతురుడు

శతవసంతాలు పలు స్వర్ణఖచిత ఆభరణాల స్నిగ్ధ ముగ్ధ మనోహర సిరి వెన్నెల వెన్నెల రంజిత మంగళగల వుమ్మిడి వంశ మణిహారంలో శ్రీహరి సిగ కంఠహార మణిపూస వుమ్మిడి శ్రీహరి. శ్రీహరి వంశసంజాతలు అజయ్, ప్రశాంత్‌లు మరియొక శతవసంతములు వర్ధిల్లురుగాక!


We Provide your comfortable Stay and Tasty Food Hospitality

Bhimas Deluxe Hotel

(PROPRIETORS BHIMAS HOTELS LIMITED)

34-38, G.Car Street (Near Railway Station),
TIRUPATI - 517 501 (A.P.)
Phone : 0877-2225521, 6669199, Fax : 2225471
Website : www.bhimasdeluxehotels.com
E-mail : bhimasdeluxe@rediffmail.com

Compliments from
Sri Krishna Bhat

When you come to
Holy Pilgrimage Centre Tirupati & Tirumala

WOOD SIDE ANNEXE
Opp. to Govindarajulu Temple, 20. E.car Street, Tirupathi.

WOODSIDE
Ring Road, Tirumala. Ph : 517504

HOTEL WOODSIDE
E.Car Street, Tirupathi. Ph : 2284464

# జీ.వి. రావ్ పేజీ

(గోటేటి వేంకటేశ్వరరావు)

## లేచి నిలబడండి! బాధ్యతనంతా మీ భుజస్కంధాలపైనే వేసుకోండి. మీ భవిష్యత్తుకు మీరే సృష్టికర్తలని తెలుసుకోండి!

- స్వామి వివేకానంద



ఏప్రిల్ నెల అంటే అమ్మ నెల, అమ్మను గురించి మీతో నాలుగు మాటలు నా మనసులో వున్నవి పంచుకోవడమే. అదో తృప్తి, కొంతమంది పైత్యమనుకోవచ్చు



**నిజమే అమ్మ పైత్యాన్ని.**
**అమృతం నిండిన ఆత్మీయత అమ్మ**
**కష్టమొస్తే గుర్తుకువచ్చే మొదటినేస్తం అమ్మ**
**మాటకందని అప్యాయత అమ్మ**
**అమ్మ అనే పదానికి అర్థం అనంతం**
**నీ జీవితాంతం తోడువచ్చేది అమ్మప్రేమ ఒక్కటే**
**అమ్మ అంటే అభయం, ధైర్యం, ప్రేమ**
**కనులు తెరిచినవెంటనే మొట్టమొదటగా కనిపించే దైవం అమ్మ.**

– మా కోసమే జీవించి, మా కోసమే శ్వాసించి, చివరిరోజుల్లో శ్వాసకూడా సరిగ్గా తీసుకోలేక బాధపడింది. ఎంతో ఆయాసపడింది. అవస్థ పడింది. అతి సాధారణ మధ్యతరగతి కుటుంబం మాది. ముగ్గురు కొడుకుల పెళ్ళిళ్ళు, మనుమలు, మనుమరాండ్రు అందరిని చూసింది. పెద్ద మనవరాలు పెళ్ళివరకూ వుంటే బాగుండు ననుకొంది; అది జరుగలేదు. ఎపుడు కుటుంబ ఉన్నతి గురించిన ఆలోచనలు వుండేవి. అమ్మ ఆరోగ్యం సరిలేకపోయినా బాధపడుతున్నప్పుడు కూడా ఆ బాధను బయటకిచెప్పకుండా పైకి ఏమి లేనట్టుగా నవ్వుతూ వుండేది. అలా అమ్మ ఆరోగ్యం క్షీణిస్తున్న కాలంలో నా తమ్ముడు భార్య అకాలమరణం అమ్మ ఆరోగ్యాన్ని పూర్తిగా పాడుచేసింది.

ఎప్పుడు తమ్ముడిని వాడి పిల్లలను తలచుకుంటూ బాధపడేది. (ఆ బాధ్యతలు నా భార్య లలిత తీసుకున్నా, లలితకు బరువెక్కువయ్యిందే అని బాధపడేది) తరువాత సంవత్సరం తనూ వెళ్ళిపోయింది. సరిగ్గా పన్నెండు సంవత్సరాలు. నేను చేసే ప్రతి పని అమ్మ ఫోటో ముందుకు వెళ్ళి చెప్పి చేస్తూ వుంటాను. అది నాకో తృప్తి, అదో చెప్పలేని అనుభూతి. అలాగే చిరాగ్గా వున్నప్పుడు అమ్మదగ్గరకెళ్లి కాస్త నా వేదనను, భయాన్ని అమ్మముందు చెప్పేస్తాను. అంతే అలా నాకు అన్నీ అమ్మే. నాకు చాలా నమ్మకం అమ్మ దీవెన వల్లే పెద్దమ్మాయి పెళ్ళి అంత బాగా చెయ్యగలిగా. (మొట్టమొదటి మనుమరాలిగా అమ్మకు మా పెద్దమ్మాయి అంటే ఇష్టం) 'అమ్మ – ఒక దేవత' అనే పదం చాలా చిన్నది అనిపిస్తోంది. అమ్మ దివ్య చరణాలకు శత సహస్రవందనములు సమర్పించుకుంటూ. ఎప్పుడూ నిత్యం, అనునిత్యం, ప్రతి నిత్యం నాలోనే వుండమ్మా అన్ని పదేపదే వేడుకుంటున్నాను.

* * *

## విశ్వవిఖ్యాత వివేకానంద! జయహో!! ఎటో వెళ్ళిపోతోంది యువత

ప్రపంచంలో ఏ దేశానికి లేనంత యువశక్తి భారతదేశానికి మాత్రమే ఉంది. ఆ యువశక్తిని మార్గనిర్దేశనం చేసి సరైన మార్గంలో పెట్టే నాయకులున్నారా? యువతరం పెడదోవ పడుతోందని విమర్శించే వారే కాని వారిని సరైన మార్గంలో పెట్టే నాయకులున్నారా? మంచి మాటలు చెపితే వింటారా? అని నిరుత్సాహపరిచే వారే ఎక్కువ. అసలు మన పాఠశాలలో కాని విశ్వవిద్యాలయాలలో కాని సనాతన ధర్మం, మన సాంప్రదాయం, సంస్కృతిలపై పాఠ్యాంశాలు వున్నాయా? మన నాయకుల గురించి తెలిపే పుస్తకాలు కనీసం పాఠశాలలోని గ్రంథాలయాలలోనైనా వున్నాయా? అసలు పాఠశాలల్లో గ్రంథాలయాలు వున్నాయా? యువతరానికి మార్గదర్శి వివేకానంద, ఆయన యువతరానికి ఇచ్చినంత స్ఫూర్తి మరెవ్వరు ఇవ్వలేదు. యువతరం ఉన్నతి గురించి ఆయన తపించినంతగా మరెవ్వరు తపించలదు. అందుకే ఆయన 'నా ఆశలన్ని యువతరం పైనే, సింహాల్లా పోరాడి వారి సమస్యను వారే పరిష్కరించుకోగలుగుతారు" ఈ మాటలు ఆయనకు యువతపై ఉన్న విశ్వాసానికి నిదర్శనం.

యువతరానికి స్ఫూర్తి ప్రదాత, ప్రేరణ అయిన స్వామిజి వందమంది యువకులనివ్వండి ఈ దేశ స్థితిగతులను మారుస్తానన్నారు. కాని నూట ఇరవై కోట్ల జనాభా వున్న ఈ దేశంలో వందమంది స్వామీజీ ఆశయాలని అమలుపరిచే యువకులనివ్వలేకపోయాం. సిగ్గుచేటు.

మనమందరం చెయ్యవలసిన పని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఉన్నతాధికారులు, నాయకులు, ముఖ్యంగా స్త్రీ శక్తి, మాతృమూర్తులు, 'ఎటోవెళ్ళిపోయింది యువత' అనకుండా వివేకానందుని ఆశయాలను నెరవేర్చే యువకులను భారతదేశానికి అందజేస్తామని దీక్షబూని స్వామిజికి నివాళులర్పిద్దాం!

ఒక్కసారి స్వామిజి కలలుగనే భారతదేశాన్ని ఊహించుకుంటూ పార్లమెంటులో వందమంది యువకులు వివేకానంద ఆశయాలు నెరవేర్చే వారిని ఊహించండి. అద్భుతంగా ఉంది కదా! ఆ దిశగా కృషి చెయ్యండి.

స్వామీజీ గురించి పెద్దల అభిప్రాయాలు.

"వివేకానందుడు తన ప్రసంగాల ద్వారా యువకులను ప్రభావితం చేసినట్లు మరే నాయకుడు ప్రభావితం చెయ్యలేదు." – నేతాజీ సుభాష్‌చంద్రబోష్

"నా విద్యార్థి దశలో వివేకానందుని బోధనలు చదివి ఎంతో స్ఫూర్తి పొందాను" – లాల్ బహదూర్ శాస్త్రి

"శక్తికి కేంద్రమైన వివేకానంద నుండి భారత యువత స్ఫూర్తిని పొంది ఉన్నతి సాధించాలని ఆశిస్తున్నాను." – పండిట్ నెహ్రూ

"వివేకానందుని బోధనలు వింటే చాలు నా దేహం విద్యుద్ఘాతం తగిలినట్లుగా ప్రకంపిస్తుంది. ఆయన బోధలు మనలో నిద్రాణమై ఉన్న ఆత్మశక్తిని జాగృతం చేస్తాయి" – రోమారోలో

జయహో వీర నరేంద్ర!!

జయహో!!

## ధరిత్రీ దినోత్సవం

(ఇది నా ముఖపుస్తకం మిత్రుడు గణపతి.V.R కవిత)

**అమ్మా ధరిత్రీ! నీ గుండెల్ని వేల అడుగుల లోతుకి తోడి**
**'నీ' గర్భ జలాల్ని జుర్రుకుంటున్నాము!**
**నువ్వు తొడుకున్న అడవుల చీరల్ని**
**దుశ్శాసనుల్లాగా ఊడ్చి పారేస్తున్నాం!**
**నీ దేహంలో అంతర్భాగాలైన గుట్టల్ని**
**నిర్దాక్షిణ్యంగా నరికి తోడేస్తున్నాం!**
**నువ్వు మేనిపైన పొదుగుకున్న చెరువుల్ని కప్పేసి**
**కాన్సర్ కురుపుల్ని పేర్చినట్టు అసహ్యంగా**
**కాంక్రీట్ జంగిల్స్‌ని నాటుతున్నాం!**
**వాతావరణ కాలుష్యం, ధ్వని కాలుష్యం.**
**మానవతా విలువల కాలుష్యం, అన్నీ వెలగబెట్టి**
**అమాయకంగా, దీనంగా ఫోజులిస్తాం!**
**వర్షాల కోసం, నీళ్ళకోసం, పంటల కోసం, ఆరోగ్యం కోసం**
**యాగాలు చేస్తాం ! హోమాలు చేస్తూ**
**ఫోటోలు పేపర్లలో వేసుకుంటాం!**
**ఇవ్వాళ్ళ నీ 'దినం' జరుపుకొంటున్నాం!**
**వైభవంగా ఉత్సవం జరుపుతున్నాం!**
**పెద్దసార్లు వస్తుండ్రు నీ గురించి మాట్లాడే దానికి!**
**వాళ్ళు హెలికాప్టర్లు దిగే దానికి జాగా కోసం**
**తోటల చెట్లన్ని నరికినం! హెలిపాడ్‌ను కట్టినం!**
**నీ దినోత్సవం అంటే తమాషనా మరి!!!**